# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సోమవారం 2 డిసెంబర్ 2024

సంపుటి: 14, సంచిక: 243, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## సంతృప్తినిచ్చిన ఏడాది పాలన

### డిసెంబర్ 9 నుంచి అసెంబ్లీ సమావేశాలు




**హైదరాబాద్ డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ఈ నెల 9 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో రైతు భరోసా విధివిధానాలు, కులగణన వివరాలపై ప్రధానంగా చర్చ జరిగే అవకాశం ఉన్నది. అయితే ఈ సమావేశాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్

..మిగతా 2లో

## ఎఫ్‌బీఐ చీఫ్‌గా కశ్యప్ పటేల్

### ఇండియన్ అమెరికన్‌కు ట్రంప్ కీలక బాధ్యతలు



2

# ఏడాది పాలనలో ఏం పొడిచిండని సంబరాలు

## బూతుల మాట ఎత్తకుంటే చర్చలకు సిద్ధం

జాబ్ క్యాలెండర్ ప్రకారం

గ్రూప్ 1, 2, 3, 4 నియామకాలు ఎప్పుడు

రేవంత్ భాష మార్చుకుంటే బీజేపీ చర్చకు సిద్ధం

ఫామ్ హౌజ్‌లో ఉన్న కేసీఆర్‌తో కాంగ్రెస్ సంబంధాలు

బీఆర్ఎస్ హయాంలో భూసేకరణ చేపట్టవద్దని కాంగ్రెస్ ధర్నాలు

మేనిఫెస్టో అమలుకు వనరులు

ఎలా సమకూర్చుకోవాలో కూడా రోడ్డు మ్యాప్ లేదు

కాంగ్రెస్ ఏడాది పాలనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చార్జిషీట్



**హైదరాబాద్ డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి భాష మార్చుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలుపై చర్చకు తాను సిద్ధమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై ఆరు అబద్ధాలు, 66 మోసాలు పేరిట కిషన్‌రెడ్డి ఛార్జిషీట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ భాష మార్చుకుంటేనే రేవంత్‌రెడ్డితో చర్చకు వస్తాం.కేసీఆర్ లాగా అదే భాష కాకుండా, నిర్మాణాత్మక అంశాలపై మేము చర్చకు సిద్ధం. కుల గణనను మేము వ్యతిరేకించడం లేదు. జాబ్ క్యాలెండర్ ప్రకారం. గ్రూప్ 1, 2, 3, 4 నియామకాలు ఎప్పుడో పూర్తవ్వాలి. ఇప్పటి వరకు ఫస్ట్ ఫేస్ కూడా పూర్తికాలేదు. షెడ్యూల్ ప్రకారం ఇప్పటివరకు ఏదీ పూర్తవ్వలేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు. భూసేకరణ చేపట్టవద్దని కాంగ్రెస్ నేతలు ధర్నాలు చేశారు. కాంగ్రెస్ కూడా భూసేకరణ చేపట్టే సమయంలో పద్ధతి ప్రకారం చేయాలి. రైతులతో మాట్లాడి పరిష్కారం

..మిగతా 2లో



# ఏటూరులో మావోల ఏరివేత


## ఏడుగురు మావోయిస్టుల హతం

### గ్రేహౌండ్స్, మావోయిస్టుల మధ్య భీకర పోరు

### మృతుల్లో మావోయిస్టు కీలక నేత భద్రు

**ఏటూరునాగారం డిసెంబర్ 1 (నిఘా న్యూస్)** ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం చెల్పాక గ్రామ సమీపంలో భారీ ఎన్కౌంటర్లో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. మృతి చెందిన వారిని ఇల్లందు- నర్సంపేట ఏరియా కమిటీ దళంగా పోలీసులు గుర్తించారు. కాగా ఎన్కౌంటర్లో మృతి చెందిన వారిలో ఇల్లందు - నర్సంపేట ఏరియా పార్టీ కార్యదర్శి తెలంగాణ స్టేట్ కమిటీ మెంబర్ కుర్సం మంగు అలియాస్ భద్రు(35) అలియాస్ పాపన్న, ఏటూరునాగారం మహదేవ్ పూర్ ఏరియా కమాండర్ ఈగోలపు మల్లయ్య అలియాస్ మధు(43)తో పాటు దళ నాయకులు ముస్సాకి దేవల్ అలియాస్ కరుణాకర్ (22), దళ సభ్యురాలు ముస్సాకి జమున(23), జైసింగ్ (24), కిషోర్ (22), కామేష్(23) ఉన్నారు. ఆదివారం తెల్లవారు జామున పోలీస్ కూంబింగ్ దళాలకు చెల్పాక వద్ద మావోయిస్టులు ఎదురు పడటంతో ఎదురు కాల్పులు మొదలయ్యాయి, కాల్పుల అనంతరం పోలీసులు ఘటనా స్థలంలో ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలను గుర్తించారు. మూడు ఏకే-47,రైఫిల్స్ పోలీసులు స్వాధీనం

..మిగతా 2లో



## బ్రిక్స్ దేశాలకు ట్రంప్ వార్నింగ్

వ్యాపార, వాణిజ్య వ్యవహారాల్లో డాలర్‌ను కాదని, బ్రిక్స్ దేశాలు సొంత ఉమ్మడి కరెన్సీని తయారు చేసినా, లేదంటే వేరే కరెన్సీని ఉపయోగించినా వాటిపై 100 శాతం సుంకం

2



2

## కారును ఢీ కొట్టిన ట్రక్కు

ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం

రాయ్‌పూర్ నుంచి అంబికాపూర్ వెళ్తున్న కారు

## సంక్రాంతి తరువాత...

# రైతు భరోసా చెల్లింపులు

### విధివిధానాలపై శాసనసభలో చర్చ.. ఉపముఖ్యమంత్రి భట్టి నేతృత్వంలో కమిటీ

### విలేకరుల సమావేశంలో ప్రకటించిన రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ డిసెంబర్ 1 (నిఘా న్యూస్)** సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్‌లో జరిగే శాసనసభ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించి విధివిధానాలు ఖరారు చేసి సంక్రాంతి తర్వాత రైతు భరోసా చెల్లిస్తామన్నారు. ఈ విషయంలో మారీచుల మాటలను విశ్వసించరాదని రైతాంగానికి సూచించారు. ప్రజా ప్రభుత్వం - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా పాలమూరు జిల్లాలో జరిగిన రైతు పండుగ విజయవంతమైన నేపథ్యంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు దామోదర రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతు పండుగలో

..మిగతా 2లో

## మహా పీఠంపై బీజేపీదే ఫైనల్ నిర్ణయం

### తేల్చేసిన ఏక్‌నాథ్ షిండే

2



## నటి శోభిత ఆత్మహత్య

శోభిత ఆత్మహత్యపై అనుమానాలు


దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

2



## జనాభా తగ్గుతుండడంపై ఆర్ఎస్ఎస్ ఆందోళన

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్



## ప్రజాభిప్రాయ సేకరణతోనే... సంక్షేమ పథకాలు విజయవంతం

**అమరావతి డిసెంబర్ 1 (నిఘా న్యూస్)** ప్రతి పథకంపై ప్రజాభిప్రాయం తప్పనిసరన్న సీఎం ప్రభుత్వంలో కీలకం కానున్న ఐవీఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలన్న సీఎం చంద్రబాబు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, పౌర సేవలపై ప్రజల నుంచి నిరంతర ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. ఇందులో భాగంగా మెరుగైన సేవల కోసం నేరుగా లబ్ధిదారుల నుంచి అభిప్రాయ సేకరణ జరపాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు ఐవీఆర్ఎస్ విధానాన్ని విస్తృతంగా ఉపయోగించాలని చెప్పారు. ఏ అంశంపైనైనా ప్రజలు చెప్పిందే ఫైనల్ అని స్పష్టం చేశారు. నాణ్యమైన సేవల కోసం ఖచ్చితమైన అభిప్రాయం చెప్పాలని ప్రజలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చేపట్టే కార్యక్రమాలు, తీసుకునే నిర్ణయాలపై ప్రజాభిప్రాయ సేకరణ ప్రకారం ముందుకు వెళ్లాలని సర్కార్ నిర్ణయించింది. ప్రజలకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు వారి అభిప్రాయాల మేరకు నడుచుకోనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందుకను గుణంగా ఇకపై ప్రభుత్వం అమలు చేసే పథకాలపై ఐవీఆర్ఎస్ ఫోన్లు చేయడం ద్వారా ఆయా కార్యక్రమాల అమలు

..మిగతా 2లో

## ఢిల్లీలో ఒంటరి పోరుకు సిద్ధమైన కేజ్రీవాల్



2

# సంక్రాంతి తరువాత రైతు భరోసా చెల్లింపులు



మొదటి పేజీ తరువాయి...

ప్రత్యక్షంగా పాల్గొన్న రైతాంగం, రాష్ట్ర వ్యాప్తంగా 568 రైతు వేదికల ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొన్న లక్షలాది రైతులందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా చెల్లించేది గ్యారెంటీ. ఈ విషయంలో ఎవరినీ నమ్మకండి. రైతు భరోసా విధి విధానాలను ఖరారు చేయడానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మంత్రులు తుమ్మల పొంగులేటి నేతృత్వంలో మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించాం. ఈ నెలలో జరిగే శాసనసభ సమావేశాల్లో విధి విధానాలపై చర్చించి సంక్రాంతి తర్వాత రైతు భరోసా చెల్లిస్తామని హామీ ఇస్తున్నాం. రైతు భరోసా పథకం కొనసాగుతుంది. ప్రభుత్వ పరంగా వాస్తవాల ప్రాతిపదికన కొన్ని అంశాలు చర్చించుకుని ముందుకు వెళ్లడం ద్వారా రైతాంగానికి, మహిళలకు, విద్యార్థినీ విద్యార్థులకు ఒక మంచి పాలన అందించడం సాధ్యమవుతుంది. రాష్ట్రం ఏర్పడే నాటికి 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో 69 వేల కోట్ల అప్పులు ఉండేవి. సరిగ్గా పదేళ్లు పూర్తి చేసుకున్న తర్వాత తెలంగాణకు ఏడు లక్షల కోట్ల అప్పు ఉంది. ఆ అప్పుపై అసలు, మిత్తి కలిపి ప్రతి నెలా 6,500 కోట్ల రూపాయలు చెల్లించే పరిస్థితి ఉంది. తెలంగాణ ప్రభుత్వంపై ఇంత అప్పు ఉందన్న సంగతి ఆ పదేండ్లలో ఏ సందర్భంలో కూడా ఆర్థిక నిపుణులుగానీ, రాజకీయ విశ్లేషకులు గానీ ఆర్థిక మంత్రిగానీ ప్రజలకు వాస్తవాలు వెల్లడించలేదు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టి తర్వాత వాస్తవ పరిస్థితులు ప్రజలకు వివరించాలన్న ఉద్దేశంతో ఆస్తులు, అప్పులు, విద్యుత్, సాగునీటి రంగాలపై శ్వేతపత్రం విడుదల చేశాం. ఆ లెక్కల ప్రకారం 7 లక్షల కోట్ల అప్పులు తేలాయి. దీన్ని బట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏ విధంగా క్షీణించిందో ప్రజలు అర్థం చేసుకోవాలి. గత ప్రభుత్వం చెల్లించాల్సిన రైతు బంధు చెల్లించకుండా బకాయి పెడితే, అధికారం చేపట్టిన వెంటనే 7,625 కోట్ల రూపాయలు తమ ప్రభుత్వం చెల్లించింది. నాలుగు విడతల్లో కలిపి మొత్తంగా 25,35,964 మంది రైతు కుటుంబాలకు 20,616.89 కోట్ల రూపాయల మేరకు రుణ మాఫీ చేశాం. ఒకటవ విడత %–% 18-07-2024 నాటికి లక్ష రూపాయల లోపు ఉన్న 11,34,412 మంది రైతులకు 6034.96 కోట్ల రూపాయలతో రుణమాఫీ చేశాం. రెండవ విడత – 30-07-24 నాటికి లక్షన్నర వరకు 6,40,823 మంది రైతులకు 6,190.01 కోట్ల రూపాయల మేరకు రుణ మాఫీ జరిగింది. మూడవ విడత %–% 15-08-2024 నాడు రెండు లక్షల వరకు 4,46,832 మంది రైతులకు 5,644.25 కోట్ల రూపాయల మేరకు రుణ మాఫీ అయింది. నాలుగవ విడత సాంకేతిక లోపాలు, రేషన్ కార్డు లేదా బ్యాంకుల్లో లోపాల వంటి కారణాలతో నిలిచిపోయిన 3,13,897 మంది రైతు కుటుంబాలకు 2747.67 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో వేయడం జరిగింది. దేశ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఈనాటి వరకు ఏ రాష్ట్రంలో కూడా ఇంత తక్కువ సమయంలో ఇంత పెద్ద మొత్తంలో రుణమాఫీ ఏ ప్రభుత్వం కూడా చేయలేదు. ఈ దేశంలోనే ఇదొక రికార్డు. 2018 ఎన్నికల తర్వాత గత ప్రభుత్వం రుణ మాఫీ 4 ఏండ్ల పాటు సాగదీస్తూ విడత వారిగా చెల్లించడంతో వడ్డీలకే పోయిందని, 2018-23 మధ్య ఐదేండ్ల కాలంలో 3,031 కోట్ల మాత్రమే అసలు రుణ మాఫీ చేసింది. గత ప్రభుత్వం 2023 వానాకాలం చెల్లించకుండా వదిలేసిన రైతు బంధు బకాయిలు 7,625 కోట్ల రూపాయల కూడా ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే చెల్లించింది. గతంలోవరి వేస్తే ఉరి వేసుకోవలసిందే, ధాన్యం కొనుగోలు కేంద్రాలే ఉండవని చెప్పిన పరిస్థితుల నుంచి వరి వేసుకోండి. కొంటామని చెప్పి భరోసా ఇవ్వడంతో పాటు సన్నాలు వేసుకుంటే బోనస్ ఇస్తామని ప్రోత్సహించాం. వర్షాకాలంలో సన్నాలకు బోనస్ ఇచ్చాం. బోనస్ ఒక్కసారి ఇచ్చి వదిలేయడం కాదు. వచ్చే సీజన్‌లో కూడా బోనస్ ఇస్తాం. తెలంగాణలో వాడకం ఎక్కువగా ఉన్న, అలాగే దిగుబడి అధికంగా ఉండే తెలంగాణ సోనా, బీపీటీ, హెచ్ఎంటీ వేయాలి. తెలంగాణ ప్రజలు అత్యధికంగా ఈ బియ్యం ఎక్కువగా తింటారు. రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వంటి ప్రభుత్వ వసతి గృహాల్లో సన్న బియ్యంతో అన్నం పెట్టనున్నాం. ఆ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకుని రైతాంగం అధిక వినియోగం ఉన్న సన్న రకాలను వేయాలి. ఈ ప్రభుత్వం రైతుల కోసమే ఉన్నది. వ్యవసాయం దండగ కాదు. పండుగ అన్న భరోసా రైతుల్లో కల్పించాలని ముఖ్యమంత్రి అన్నారు.



## ఏటూరులో
# మావోల ఏరివేత

మొదటి పేజీ తరువాయి...

చేసుకున్నారు. దళ కమాండర్ బద్రుతో పాటు మరో ఆరుగురు మావోయిస్టులు హతమయ్యారు.బద్రుపై ప్రభుత్వం ప్రకటించిన రూ.20 లక్షల రివార్డు ఉంది. అంతేకాకుండా గుత్తికోయ సామాజిక వర్గానికి చెందిన బద్రు స్వస్థలం ఛత్తీస్ గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా చెరమంగి,ఏగోళపు మల్లయ్య అలియాస్ మధుది పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామం. ముస్సాకి దేవల్ అలియాస్ కరుణాకర్ స్వస్థలం బీజాపూర్ జిల్లా ఉసూర్ గ్రామం. అలాగే మిగతా నలుగురు మావోయిస్టు సభ్యులైన ముస్సాకి జమున, జైసింగ్, కిషోర్, కామేష్లు కూడా ఛత్తీస్గడ్ కు చెందినవారే కావడం గమనార్హం. చనిపోయిన మావోయిస్టుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ములుగు జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించనున్నట్లు సమాచారం.

## ఎఫ్‌బీఐ చీఫ్‌గా
# కశ్యప్ పటేల్

### ఇండియన్ అమెరికన్‌కు ట్రంప్ కీలక బాధ్యతలు




వాషింగ్టన్ డిసెంబర్ 1 (నిఘా న్యూస్): అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్ వచ్చే నెలలో ప్రమాణం స్వీకారం చేయనున్నారు. ఈనేపథ్యంలో తన ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తన పరిపాలన టీమ్‌లోకి ఒక్కొక్కరిని తీసుకుంటున్నారు. ఇప్పటికే పలువురు భారత సంతతికి చెందిన వ్యక్తులకు కీలక పదవులు కేటాయించారు. తాజాగా కశ్యప్ పటేల్‌కు ముఖ్యమైన బాధ్యతలు అప్పగించారు. దేశంలోనే అత్యంత ముఖ్యమైన దర్యాప్తు సంస్థ ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ చీఫ్‌గా పటేల్‌ను నియమించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. 'ఎఫ్‌బీఐ తదుపరి డైరెక్టర్‌గా కాష్ పటేల్ వ్యవహరిస్తునందుకు నేను గర్విస్తున్నా. కాష్ గొప్ప లాయర్, పరిశోధకుడు. దర్యాప్తులో దిట్ట. అమెరికాలో అవినీతి నిర్మూలనకు, న్యాయాన్ని గెలిపించేందుకు నిరంతరం శ్రమిస్తున్న అమెరికా ఫస్ట్ ఫైటర్. అమెరికా ప్రజల రక్షణలో ఆయన కృషి గొప్పది. ఆయన నియామకంతో ఎఫ్‌బీఐకి పునర్వైభవం తీసుకొస్తాం' అంటూ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫాంలో వెల్లడించారు. కశ్యప్ పూర్వీకులు గుజరాత్ నుంచి వలస వెళ్లారు. అతని తల్లిదండ్రులు తూర్పు ఆఫ్రికాలో పెరిగారు. కాష్ తండ్రి, ఉగాండలో నియంత ఈదీ అమిన్ బెదిరింపుల కారణంగా అమెరికాకు వలస వచ్చారు. 1980లో న్యూయార్క్‌లోని గార్డెన్ సిటీలో కశ్యప్ జన్మించారు. యూనివర్శిటీ ఆఫ్ రిచ్‌మాండ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. అనంతరం యూనివర్శిటీ కాలేజ్ లండన్‌లో న్యాయవిద్యను పూర్తి చేశారు. ఆ తర్వాత ఓ లా సంస్థలో పని చేయాలనుకున్నా కొలువు లభించలేదు. దీంతో మియామీ కోర్టుల్లో లాయర్‌గా వివిధ హెూదాల్లో సేవలందించారు.

## జనాభా తగ్గుతుండడంపై
# ఆర్ఎస్ఎస్ ఆందోళన

### రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్

నాగపూర్ డిసెంబర్ 1 (నిఘా న్యూస్): మహారాష్ట్ర నాగ్ పూర్‌లో ఆదివారం జరిగిన ఆర్ఎస్ఎస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంతానోత్పత్తి రేటు 2.1 శాతానికి మించి ఉండాలని ఆధునిక జనాభా శాస్త్రం చెబుతోందన్నారు. జనాభా తగ్గుదల ఆందోళన కలిగించే అంశమని.. సమాజంలో సంతానోత్పత్తి రేటు 2.1 శాతం కంటే తక్కువగా ఉంటే.. ఆ సమాజం ఎలాంటి సంక్షోభం అవసరం లేకుండానే భూమిపై మనుగడ అంతరించిపోయే అంచునకు చేరుకుంటుందని ఆధునిక జనాభా శాస్త్రం చెబుతోందన్నారు. జనాభా తగ్గడం వల్ల అనేక భాషలు, సమాజాలు ఇప్పటికే ఉనికి కోల్పోయాయన్నారు. 1998, 2002లో భారత జనాభా విధానం రూపొందిందని, 2.1 శాతానికి కంటే సంతోనోత్పత్తి పడిపోకుండా చూడాల్సిన అవసరాన్ని గుర్తించిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ పేర్కొన్నారు. సమాజం మనుగడకు ఇద్దరు, ముగ్గురి అవసరం ఉందన్న ఆయన ఆధునిక జనాభా శాస్త్రం చెబుతున్నది కూడా ఇదే చెబుతుందన్నారు. ఈ సంఖ్య చాలా కీలకమని లేకపోతే తీవ్ర పరిణామాలుంటాయన్నారు. జనాభా వృద్ధి రేటు తగ్గుముఖం పట్టడం సమాజానికి ఏమాత్రం మంచిది కాదన్నారు. ఇదిలా ఉండగా, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక దేశంలో సంతానోత్పత్తి రేటు తగ్గుతూ వస్తున్నది. 1950 సంవత్సరంలో ఫెర్టిలిటీ రేటు 6.2శాతం కంటే ఎక్కువ ఉండగా.. ప్రస్తుతం అది 2.1శాతానికి తగ్గింది. ఇలా కొనసాగితే 2050 నాటికి సంతానోత్పత్తి రేటు 1.3కి పడిపోయే అవకాశం ఉందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కారును ఢీ కొట్టిన ట్రక్కు

### ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం
### రాయ్‌పూర్ నుంచి అంబికాపూర్ వెళ్తున్న కారు

న్యూఢిల్లీ డిసెంబర్ 1 ( నిఘా న్యూస్) జగదల్‌పూర్‌కు కారులో బయలుదేరగా ఉదయపూర్ అదానీ గెస్ట్ హౌస్ సమీపంలో ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను కట్టర్ల సహాయంతో తొలగించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సంతృప్తినిచ్చిన ఏడాది పాలన

మొదటి పేజీ తరువాయి...

భావిస్తోంది. ఆరు గ్యారంటీలను ప్రభుత్వం అటకెక్కించడంపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని ఎండగట్టాలని నిర్ణయించింది. రైతు భరోసా విధివిధానాలపై అసెంబ్లీలో చర్చిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ ఉదయం ఒక ప్రకటన చేశారు. కులగణన వివరాలపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరుగుతుందని చెప్పారు. కాంగ్రెస్ ఏడాది పాలన తనకు సంతృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అంతేగాక సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేస్తామని ప్రకటించారు.

# బ్రిక్స్ దేశాలకు ట్రంప్ వార్నింగ్

### వ్యాపార, వాణిజ్య వ్యవహారాల్లో డాలర్‌ను కాదని, బ్రిక్స్ దేశాలు సొంత ఉమ్మడి కరెన్సీని తయారు చేసినా, లేదంటే వేరే కరెన్సీని ఉపయోగించినా వాటిపై 100 శాతం సుంకం

వాషింగ్టన్ డిసెంబర్ 1 (నిఘా న్యూస్): బ్రిక్స్ దేశాలైన బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలకు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. అంతర్జాతీయంగా జరిగే వ్యాపార,వాణిజ్య వ్యవహారాల్లో డాలర్‌ను కాదని, బ్రిక్స్ దేశాలు సొంత ఉమ్మడి కరెన్సీని తయారు చేసినా, లేదంటే వేరే కరెన్సీని ఉపయోగించినా వాటిపై 100శాతం సుంకం విధిస్తామని స్పష్టం చేశారు. ఈ ఏడాది అక్టోబర్‌లో రష్యాలోని కజాన్ వేదికగా బ్రిక్స్ దేశాల సదస్సు జరిగింది. ఆ సదస్సులో బ్రిక్స్ దేశాలు ఉమ్మడి కరెన్సీపై దృష్టిపెట్టాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ పిలునిచ్చిన నేపథ్యంలో.. అమెరికా అధ్యక్షుడిగా రెండో దఫా బాధ్యతలు చేపట్టనున్న డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. బ్రిక్స్ దేశాలు అంతర్జాతీయ వ్యాపార,వాణిజ్య వ్యవహారాల నిమిత్తం తమ సొంత కరెన్సీ తయారు చేసుకోవాలని, లేదంటే ఇతర కరెన్సీ వినియోగించాలనే ప్రయత్నాలు చేస్తున్నాయి. డాలర్‌ను వద్దనుకుని సొంతం కరెన్సీని



తయారు చేసుకోవడం అంతమంచిది కాదు. కాదు కూడదు అంటే వాటిపై 100 సుంకం విధిస్తాం. అంతేకాదు, అద్భుతమైన ఆర్థిక వ్యవస్థతో అగ్రగామిగా ఉన్న అమెరికాతో మీరు (బ్రిక్స్) వ్యాపార వ్యవహారాల నుంచి దూరం కావాల్సి వస్తుంది. ఒకవేళ డాలర్ వద్దనుకుని వేరే కరెన్సీతో వ్యాపారం చేస్తామంటే అది అసాధ్యమే అవుతుంది. అయితే అంతర్జాతీయ వాణిజ్యంలో డాలర్‌ను ఏ ఇతర కరెన్సీతో భర్తీ చేయలేదని ట్రంప్ నొక్కాణించారు. అయితే, బ్రిక్స్ సొంత కరెన్సీ వినియోగాన్ని భారత్ వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. ఫార్మాస్యూటికల్స్, ఐటీ, టెక్స్‌టైల్స్ వంటి క్లిష్టమైన రంగాల్లో అమెరికాతో బలమైన వాణిజ్య సంబంధాన్ని కొనసాగుతున్న భారత్, డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగే అంతర్జాతీయ వ్యాపార,వాణిజ్య వ్యవహారాలపై భారత్ అప్రమత్తంగా ఉంది. ఈ తరుణంలో బ్రిక్స్ దేశాలు సొంత కరెన్సీతో అంతర్జాతీయ వ్యాపార వ్యవహారాలు చేయడం మంచిది కాదని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. డాలర్ కాదంటే వాణిజ్యం పరంగా పోటీ,నష్టాల్ని చవిచూడాల్సి వస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారని దక్షిణాఫ్రికాకు చెందిన ప్రముఖ మీడియా సంస్థ మెయిల్ తన కథనంలో హైలెట్ చేసింది.

## ప్రజాభిప్రాయ సేకరణతోనే...
# సంక్షేమ పథకాలు విజయవంతం

మొదటి పేజీ తరువాయి...

తీరును తెలుసుకోనున్నారు. ఈ క్రమంలో లబ్ధిదారులకే నేరుగా కంప్యూటర్ బేస్డ్ ఫోన్ కాల్స్ ద్వారా ఆ పథకం వల్ల ప్రయోజనం, దాని అమలు, సేవల్లో నాణ్యత వంటి అంశాలపై ఫీడ్ బ్యాక్‌ను ప్రభుత్వం సేకరించనుంది. వాటిపై ప్రజలు ఇచ్చే రేటింగ్ ఆధారంగా సర్కార్ మార్పులు చేర్పులు చేసుకొని పనిచేయనుంది. ఇంటింటికీ పింఛన్లు, దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాలకు సంబంధించి ఈ ఫీడ్ బ్యాక్ తీసుకోనున్నారు. పింఛను సక్రమంగా ఇంటి వద్దనే అందుతుందా లేదా దీపం పథకం ఉచిత గ్యాస్ సిలిండర్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా వంటి ప్రశ్నల ద్వారా లబ్ధిదారుల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలతో పాటు ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీల అమలుపైనా ప్రజాభిప్రాయాన్ని ఐవీఆర్ఎస్ ద్వారా సర్కార్ తెలుసుకోనుంది. ఉచిత ఇసుక విధానం అమలు, నూతన మద్యం పాలసీ, అమ్మకాలపైనా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించనున్నారు. పథకాలు, కార్యక్రమాలతో పాటు రానున్న రోజుల్లో రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ వంటి పలు కీలక శాఖల్లో ప్రజలు పొందుతున్న పౌరసేవలపై కూడా ఐవీఆర్ఎస్ ద్వారా సమాచారం సేకరించనున్నారు. ఈ సమాచారంలో ప్రజలు ఎక్కడైనా అసంతృప్తి వ్యక్తం చేస్తే వాటికి గల కారణాలు విశ్లేషించి సేవలను మరింత మెరుగుపరుస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల్లో కూడా బాధ్యత పెంచి మంచి సేవలు ప్రజలకు అందేలా చేయాలని సర్కార్ భావిస్తోంది. ప్రజలు చెప్పిందే ఫైనల్ అనే విషయం ప్రాతిపదికన పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఫోన్‌కాల్స్‌కి ప్రజలు ఓపిగ్గా తమ అభిప్రాయాలు చెప్పాలని కోరారు. ఈ ఫోన్ కాల్స్‌కి ప్రజలు వెచ్చించే ఒకటి రెండు నిమిషాల సమయంతో సర్కార్ నుంచి ఉత్తమ సేవలు పొందే అవకాశం ఏర్పడుతుందని వివరించారు. దీనికి ప్రజలు తమ వంతుగా సహకరించాలని చెప్పారు.




మంచి పాలనకు, నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించే కార్యక్రమంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ఐవీఆర్ఎస్ విధానం ద్వారా వచ్చే ఖచ్చితమైన అభిప్రాయాలను తెలుసుకోవడంపై గతంలోనూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రయోగం చేసింది. అయితే ముఖ్యమంత్రి మెప్పు కోసం కొందరు అధికారులు ప్రజల వాస్తవ అభిప్రాయాలను తెలియనివ్వకుండా జాగ్రత్త పడ్డారు. అంతా బాగుంది అనే రీతిలో తప్పుడు సమాచారం ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. అలాంటివి పునరావృతం కాకుండా పటిష్ట వ్యవస్థ ద్వారా దీనిని జరిపితే మంచి ఫలితాలు వస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల ఖరారు విషయంలో చంద్రబాబు ఇదే విధానాన్ని పాటించారు. విజయవాడ వరదల సమయంలో ప్రజలకు ప్రభుత్వం నుంచి అందే సాయంపైనా కాల్స్ ద్వారా సమాచారం తీసుకున్నారు. ఇప్పుడు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో దీన్ని విరివిగా వాడేందుకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. దీనిపై ఖచ్చితమైన సమాచారం ఇచ్చే అధికారులనే ఈ టీమ్ లో నియమిస్తే ఫలితాలు బాగుంటాయన్నది విశ్లేషకుల మాట.

# ఢిల్లీలో ఒంటరి పోరుకు సిద్ధమైన కేజ్రీవాల్

న్యూఢిల్లీ డిసెంబర్ 1 (నిఘా న్యూస్): రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. తాము ఒంటరిగానే బరిలోకి దిగుతామని ఆదివారం వెల్లడించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్ ఇలాంటి ప్రకటన చేయడం వల్ల ఇండియా కూటమికి పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లు అయ్యింది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పొత్తులకు దూరంగా ఉంటుంది. ఒంటరి పోరుకు మేము సిద్ధం అవుతున్నాం అని విలేకరుల సమావేశంలో పాల్గొన్న కేజ్రీవాల్ స్పష్టం చేశారు. వాస్తవానికి ఇంతకు ముందే, ఢిల్లీ ఎన్నికల్లో పొత్తు లేకుండా చేస్తామని కాంగ్రెస్ కూడా ప్రకటించింది.

### కలిసి పోటీ చేసినా నో యూజ్

వాస్తవానికి ఈ ఏడాది ప్రారంభంలో ఢిల్లీ లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్ రెండూ కలిసి పోటీ చేశాయి. కానీ ఒక్క సీటు కూడా గెలవలేక పోయాయి. మొత్తం లోక్ సభ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. అలాగే ఈ ఏడాది పంజాబ్‌లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడానికి ఆప్ నిరాకరించి, 13 స్థానాల్లో ఒంటరిగా బరిలోకి దిగింది. ఇక హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇరుపార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కుదరలేదు.

### లిక్విడ్ ఎటాక్

శనివారం దక్షిణ దిల్లీలోని మాలవీయ నగర్‌లో పాదయాత్ర నిర్వహిస్తున్న కేజ్రీవాల్‌పై ఓ వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన సంచలనం రేపింది. మెరుపు వేగంతో స్పందించిన భద్రతా సిబ్బంది అతడిని అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ దాడిపై తాజాగా కేజ్రీవాల్ స్పందించారు.

అసలు నేను చేసిన తప్పు ఏమిటి, ఢిల్లీలో శాంతిభద్రతల అంశాన్ని లేవనెత్తాను. కేంద్రమంత్రి అమిత్ షా ఈ విషయంలో చర్యలు తీసుకుంటారని ఆశించాను. కానీ దానికి బదులు పాదయాత్రలో నాపైనే దాడి జరిగింది. ఓ వ్యక్తి నాపై ద్రావకం చల్లాడు. అది హానికరమైనది కావొచ్చు. అయినా మేము భయపడం. మేము ప్రజా సమస్యలను లేవనెత్తాం. మీకు వీలైతే గ్యాంగ్‌స్టర్లను అరెస్టు చేయించండి. అంతే కానీ, మమ్మల్ని ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని మోదీ సర్కార్‌ను ప్రశ్నించారు.




# ఏడాది పాలనలో ఏం పొడిచిందని సంబరాలు

మొదటి పేజీ తరువాయి...


చేసుకోకుండా రైతులపై దాడులా ప్రజాభీష్టం మేరకు ప్రభుత్వం నడుచుకోవాలి. ఫామ్ హౌజ్‌లో ఉన్న కేసీఆర్‌తో కాంగ్రెస్ సంబంధాలు పెట్టుకుంది. కేసీఆర్ పుట్టిందే కాంగ్రెస్‌లో,కాంగ్రెస్ హయాంలోనే మంత్రిగా పనిచేశారు. రేవంత్ దృష్టిలో ఆయన్ను ప్రశ్నించే వారు వార్తలు రాసేవారు కూడా మానవ మృగాలే. కాంగ్రెస్ మేనిఫెస్టో అమలుకు ఆర్థిక వనరులు ఎలా సమకూర్చుకోవాలో కూడా రోడ్డు మ్యాప్ లేదని మండిపడ్డారు.

# నటి శోభిత ఆత్మహత్య

హైదరాబాద్ డిసెంబర్ 1 (నిఘా న్యూస్): సినీ ఇండస్ట్రీలో విషాదం చోటు చేసుకుంది. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో కన్నడ బుల్లితెర నటి ఆత్మహత్య చేసుకుంది. పలు కన్నడ సీరియల్స్‌లో నటించిన ఆమె సూసైడ్‌కు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు పోస్టుమార్టం కోసం శోభిత మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. కన్నడ సీరియల్స్‌లో నటిస్తోన్న శోభిత తన భర్తతో కలిసి గచ్చిబౌలిలోని శ్రీరాంనగర్ కాలనీలో నివాసం ఉంటోంది. అయితే శోభిత మృతిపై కారణాలను ఆమె కుటుంబసభ్యులు వెల్లడించలేదు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఇంట్లోనే సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. అయితే తన పెళ్లి తర్వాత సినిమాలకు, సీరియల్స్‌కు శోభిత. దూరంగా ఉంటున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శోభిత మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బ్రహ్మగంతు సీరియల్‌తో గుర్తింపు. శాండల్‌వుడ్‌లో బ్రహ్మగంతు సీరియల్ ద్వారా శోభిత శివన్న పాపులారిటీ తెచ్చుకుంది. గతేడాది మే 22న పెళ్లి చేసుకున్న శోభిత ఆ తర్వాత బుల్లితెరకు దూరమైంది. అయితే తన పెళ్లి ఫోటోలను కూడా సోషల్ మీడియాలో షేర్ చేయలేదు. కర్ణాటకలోని సకలేష్‌పూర్‌కి చెందిన శోభిత మొదట్లో రాజ్ మ్యూజిక్ ఛానల్‌లో వీజేగా పనిచేసింది. ఆ తర్వాత మంచి ఆర్టిస్ట్‌గా సినిమాలతో పాటు బుల్లితెరపై తనదైన ముద్ర వేసింది. కన్నడ సీరియల్ బ్రహ్మగంతులో విలన్ పాత్రలో మెరిసిన శోభిత. నీనిదలే అనే సీరియల్‌లో కూడా నటించింది. అంతేకాకుండా ఇతర భాషా సీరియల్స్‌లో కూడా కనిపించింది. బుల్లితెరతో పాటు అటెంప్ట్ టు మర్డర్, జాక్‌పాట్ సినిమాల్లోనూ నటించింది.

## మహా పీఠంపై...
# బీజేపీదే ఫైనల్ నిర్ణయం

### తేల్చేసిన ఏక్‌నాథ్ షిండే



ముంబై డిసెంబర్ 1 (నిఘా న్యూస్) మహారాష్ట్ర సీఎం పదవిపై రాష్ట్ర ఆపద్ధర్మ సీఎం ఏక్ నాథ్ షిండే పెదవి విప్పారు. అధికార మహాయుతి కూటమిలోని మూడు మిత్ర పక్షాల మధ్య సమన్వయ లోపం లేదని కొట్టి పారేశారు. ప్రభుత్వంలో అధికార పంపిణీపై తన పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ఆదివారం తెలిపారు. ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో భేటీ తర్వాత ఆరోగ్య కారణాల పేరుతో ఏక్ నాథ్ షిండే తన సొంతూరికి వెళ్లారు. ఆదివారం ఠాణేకు బయలుదేరడానికి ముందు మీడియాతో మాట్లాడుతూ ఏక్ నాథ్ షిండే తన ఆరోగ్యం బాగానే ఉందన్నారు. గత రెండున్నరేండ్లుగా సీఎం గానూ, అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో విశ్రాంతి లేకుండా పని చేయడం వల్ల ఇంటికెళ్లి విశ్రాంతి తీసుకున్నానని ఏక్ నాథ్ షిండే చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటు విషయంలో తన వైపు నుంచి ఎటువంటి అభ్యంతరాలు లేవని బీజేపీ అగ్ర నాయకత్వానికి హామీ ఇచ్చానని ఏక్ నాథ్ షిండే తెలిపారు. ప్రభుత్వ ఏర్పాటు విషయంలో శివసేన నుంచి పూర్తి మద్దతు ఉంటుందన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో హెూంమంత్రి ఎవరికి ఇస్తారన్న విషయమై తదుపరి భేటీలో ఖరారవుతుందన్నారు. మరోమారు కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో జరిగే సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. తమకు మెజారిటీ కట్టబెట్టిన రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా ఉంటామని, ప్రతిపక్షానికి కాదన్నారు.

# మహా పడిపూజకు హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే



**రామంతాపూర్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** రామంతపూర్ డివిజన్ లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అంగరంగ వైభవంగా జరిగిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాలల సభకు బయలుదేరిన నేతలు



**అడ్డగూడూరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** హైదరాబాదులో పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మాలల సింహ గర్జనకు అడ్డగూడూర్ మండలం నుంచి ఆదివారం మాల సంఘం నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మాలల ఐక్యత వర్ధిల్లాలి అంటూ సింహ గర్జన సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మేకల యాదగిరి, కురుమిళ్ళ జయరాజు, కురుమిళ్ళ భూషణం, ఎలిజాల లక్ష్మయ్య, నీలం రాములు, బైలిక వెంకన్న,ఎలిజాల ఏసోబు మేకల సామేలు ఎలిజాల దయాకర్ నీలం నరేష్ నీలం ఉమేష్, నీలం నవీన్ఎలిజాల ప్రవీణ్,కురుమిళ్ళ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలను ప్రారంభించిన జీఎంఆర్



**రామచంద్రాపురం, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** మలి వయసులోనూ క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని బిహెచ్ఎల్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ఆదివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తన నిత్య జీవితంలో క్రీడలకు సమయాన్ని కేటాయించాలని కోరారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం లభిస్తుందని తెలిపారు. అనంతరం క్రీడల నిర్వహణకు లక్ష రూపాయల సొంత నిధులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇక్బాల్, సత్యనారాయణ, శామ్యూల్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డి బావిలో అయ్యప్ప స్వామి పడిపూజ



**గుమ్మడిదల, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** గుమ్మడిదల మండలం రాంరెడ్డిబావి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ వైభవంగా జరిగింది. అయ్యప్ప స్వాములు వందలాదిగా తరలివచ్చి అయ్యప్ప స్వామి భజనలు, సంకీర్తనలు, అయ్యప్ప స్వామి నామ స్మరణతో రాంరెడ్డిబావి గ్రామం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా గౌడ్ పాల్గొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**నాగారం, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారంలో చోటు చేసుకుంది. కీసర సిఐ వెంకటయ్య తెలిపిన వివరాలు ప్రకారం బీహార్ కు చెందిన షియా శరన్ రాయ్(37) గత కొద్ది రోజులుగా నాగారం మున్సిపల్ పరిధిలోని సుర్వి బాబయ్య ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న మార్బుల్ షాప్ లో పనిచేస్తున్నాడు. రోజువారీగా శనివారం రాత్రి పదిన్నర గంటల సమయంలో తన విధులను ముగించుకొని ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలైన షియా శరన్ రాయి (37) ని సమీపంలోని ఆసుపత్రి కి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

# ప్రణాళికాబద్ధంగా కాలనీల అభివృద్ధి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




**అమీన్ పూర్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ సాయి యాక్సిస్ హెూమ్స్ కాలనీలో 60 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఆదివారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో గ్రామాలు పట్టణాలుగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. అమీన్పూర్ మండల పరిధిలోని గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడం మూలంగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు కావడంతో పాటు అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుందని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే జిఎంఆర్ 10 లక్షల రూపాయల సొంత నిధులను అందించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, శ్రీకాంత్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వ్యసనాలతో జీవితం దుర్భరం..

# ఉచిత వైద్య శిబిరంలో డిఎస్పీ భక్తవత్సలం



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** దుర్వ్యసనాలతో జీవితం దుర్భరంగా మారుతుందని డిఎస్పీ భక్తవత్సలం తెలిపారు. ఆదివారం స్థానిక వన్ టౌన్ సర్కిల్ లోని ముబారక్ షాది ఖానాలో సద్భావన సేవా సంఘం మరియు మన ప్రజా సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి డిఎస్పి భక్త వత్సలం విచ్చేసి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరం లో వైద్యుల సలహ మేరకు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అలాగే చెకప్ చేసి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో డాక్టర్లు లోకేష్ కుమార్, శృతి, తోట శ్రీకాంత్, షమనాజ్, ల్యాబ్ టెక్నీషియన్. ఇబ్రహీం, ఖాసిం, సద్భావన ఫౌండర్ సుబహాన్, గౌరవ అధ్యక్షులు పుల్లారెడ్డి అధ్యక్షులు అల్లా బకాష్, ఉపాధ్యక్షులు లక్ష్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఎంపీజే సలీం, జాయింట్ సెక్రెటరీ నారాయణ స్వామి, జీకే హుస్సేన్, షరీఫ్, మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి.అయూబ్ ఖాన్, ఉపాధ్యక్షులు కింగ్ బాషా, నరసింహ, ట్రెజరర్ మెహమూద్, మార్కెట్ ఖాదర్ వలీ, యూసుఫ్, ఫరన్ తదితరులు పాల్గొన్నారు.

# రోగితో కాదు ఎయిడ్స్ వ్యాధితో పోరాడాలి




**ప్రొద్దుటూరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ఎయిడ్స్ వ్యాధితో పోరాడాలే కానీ, రోగితో కాదని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అరకటవేముల హరి నారాయణ తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించి కరపత్రాలు ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని, అంటించుకునే వ్యాధి అని తెలిపారు. మనం పోరాడాల్సింది వ్యాధితోనే కానీ రోగితో కాదని, కావున వాళ్ళందరికీ ధైర్యాన్ని ఇచ్చి మన అందరితో పాటు కలిసి జీవించే విధంగా ఉండాలని వివరించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ గౌరీ శంకర్ మాట్లాడుతూ హెచ్ఐవి అనే క్రిమి మానవుని రక్తంలోనూ హెచ్ఐవి సోకిన తల్లి పాలలోను మొగవారి వీర్యంలో, యోని స్రావాలలో మాత్రమే బతక గలుగుతుందని, వాటి ద్వారా మాత్రమే ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి వ్యాప్తి చెందుతుందే తప్ప అంటు వ్యాధిలా వ్యాప్తి చెందదని, కావున రోజువారి కార్యక్రమాల్లో ఎదురయ్యేటువంటి పరిస్థితులను బట్టి మనం జాగ్రత్తపడి ఎయిడ్స్ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హెచ్ఐవి సోకినటువంటి తల్లి నుంచి కూడా బిడ్డకు రాకుండా జాగ్రత్త పడే విధంగా ప్రస్తుత మెడికల్ విధానాలు అభివృద్ధి చెందాయని తెలిపారు. కావున తల్లి నుంచి బిడ్డకు రాకుండా కూడా చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి ఇన్స్ట్రక్టర్ దావీద్, సలీం కళాశాల ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ పెద్దపీట


### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్



**పెబ్బేరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎల్లప్పుడూ పెద్ద పీట వేస్తుందని, ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను ఆదుకోవడమే టీడీపీ సభ్యత్వ నమోదు లక్ష్యమని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన పెబ్బేరు మండలంలోని రంగాపురం పాత పల్లి గ్రామాలలో క్రియాశీలక టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు ప్రజల నుండి మంచి విశేష స్పందన లభిస్తుందని,టీడీపీకి ఎప్పుడూ కార్యకర్తలే బలమన్నారు.ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. పార్టీ సభ్య త్వాన్ని వాట్సాప్, టీడీపీ యాప్, టెలిగ్రామ్ ద్వారా రూ.100 చెల్లించి పొందవచ్చన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పేదలకు మహిళలకు వృద్ధులకు అనేక సంక్షేమ ఫలాలు అందించారని గుర్తు చేశారు. రాష్ట్ర విభజనతో తెలంగాణలోని పేద వర్గాలు వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్



**శ్రీకాకుళం, డిశంబరు 1 (నిఘా న్యూస్):** ఎయిడ్స్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉందాం. ఎయిడ్స్ అరికడదాం అని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ అన్నారు. డిసెంబరు ఒకటిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ కళావేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అప్రమత్తంగా ఉండటంతోనే మహమ్మారిని అంతం చేయగలమని, రక్త మార్పిడి సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎయిడ్స్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఎయిడ్స్ పై వివిధ అవగాహన కార్యక్రమాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఎయిడ్స్ పై జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఎయిడ్స్ అపోహాలు వద్దని చెప్పారు. రక్త పరీక్షలు చేసినపుడు వైద్య సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని అలాగే హెచ్ఐవి పాజిటివ్ గా గుర్తించిన వారు తప్పని సరిగా చికిత్స తీసుకుంటూ మందులు తీసుకోవాలన్నారు. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని వ్యాధిగ్రస్తులకు ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. అందులో భాగంగా ఈ ఏడాది హెచ్ఐవి పిల్లల్లో, వ్యాధిగ్రస్తుల్లో మనోధైర్యం ఇవ్వాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్, ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, జిల్లా న్యాయ శాఖ సేవాధికార సంస్థ, కార్యదర్శి, ఆర్.సన్యాసి నాయుడు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.బి. మీనాక్షి, డిసిహెచ్ఎస్ డా కళ్యాణ బాబుతో కలసి అల్పాహారం స్వీకరించారు.

## ఈనెల 22న కాలభైరవుని బ్రహ్మోత్సవాలు

### కరపత్రం విడుదల చేసిన కార్పొరేటర్



**ఉప్పల్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్లోని శ్రీ స్వయంభు కాలభైరవ దేవాలయం బ్రహ్మోత్సవాల కర పత్రాన్ని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజితా రెడ్డి ఆవిష్కరించారు. డిసెంబరు 22, 23 తేదీలలో ఆలయ బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కర పత్రాన్ని ఆదివారం రజితా రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు కన్నయ్య దేవాలయ కమిటీ సభ్యులు కంచమీద శివయ్య పూజల లక్ష్మణ్ ఈగ సంతోష్ శామీర్పేట్ వినోద్ రెడ్డి ఉపేందర్ పూజల ప్రభాకర్ శామీర్పేట్ రాకేష్ రెడ్డి లింగంపల్లి రామకృష్ణ చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం



**మల్లాపూర్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** మల్లాపూర్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం ఆదివారం సూర్య నగర్ కాలనీ చౌరస్తాలో చేయడం జరిగింది. తెలుగుదేశం సీనియర్ నాయకులు సూర్ణం రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్, పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు టీజీ కె.మూర్తి లు పాల్గొన్నారు. సూర్ణం రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయ్యేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి.ఇస్మాయిల్, నరేందర్ శివరాం ప్రసాద్, శ్రీనివాస్, యాదగిరి, భరత్ కుమార్, రాజేశ్వరి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 19 న మాదిగల మహా గర్జన

### జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంల పరుశరాములు



**అడ్డగూడూరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న సారథ్యంలో జనవరి 19న హైదరాబాదులో జరగబోయే మాదిగల మహా గర్జనను అడ్డగూడూరు మండలం నుండి వేలాదిగా తరలి వెళ్లి విజయవంతం చేయాలని కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాల్గెంల పరుశరాములుమాదిగ, అడ్డగూడూరు మండల ఇంచార్జ్ ఇటికాల ఆంజనేయులు మాట్లాడుతూ మాదిగల న్యాయ ప్రదమైన ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలంటూ ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పునివ్వడం జరిగినది.కానీ ఈ రాష్ట్రంలో మాలలు తమ అధికార బలంతో వర్గీకరణ అడ్డుకోవడం జరుగుతుంది. కానీ మేము మాల సోదరులకు చెప్పేది ఏబిసిడి వర్గీకరణ చేసుకొని అన్నదమ్ములు లాగా కలిసి ఉందాం. కానీ మీరు వక్రబుద్ధితో ఏబిసిడి వర్గీకరణ అడ్డుకుంటే మా మాదిగ బిడ్డలమంతా ఏకమై మీకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరిస్తున్నాం అన్నారు.ఏది ఏమైనా ఏబిసిడి వర్గీకరణ కోసం మేడి పాపన్న సారథ్యంలో జనవరి 19న హైదరాబాద్ లో జరగబోయే భారీ బహిరంగ సభ ద్వారా మన మాదిగల ఐక్యత ను చూపించాలని అన్నారు.

## శ్రీనివాస రామానుజన్ టాలెంట్ పరీక్షలు విజయవంతం



**పెబ్బేరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** రామేశ్వరమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఫౌండర్ మంకాల శ్రీనివాసులు నిర్వహించిన శ్రీనివాస రామానుజన్ టాలెంట్ ఎగ్జామ్ విజయవంతంగా ముగిసింది. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని 5,6,7,8,9,10 తరగతుల విద్యార్థులు దాదాపు 3,500 మంది ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కమలా గార్డెన్స్ లో టాలెంట్ ఎగ్జామ్ రాశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పద్మజ, వెంకటేశ్వర్లు, ప్రతిభ, పరమేష్, సృజన్, నితిన్, శ్రావ్య,విద్య సాగర్,శ్రీలక్ష్మీ, స్రవంతి, శ్రీకాంత్, పి.శ్రీనివాసులు, కె.కె.చారీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ప్రజాపాలన విజయోత్సవాలు



**బాలాపూర్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా మున్సిపల్ కార్యాలయానికి లైటింగ్, పబ్లిక్ టెయిలెట్స్ దగ్గర పరిశుభ్రత, ముగ్గులు ప్రధాన కూడళ్లలో లైటింగ్ వేశారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సరస్వతి, శానిటరీ ఇన్స్పెక్టర్ వి యాదగిరి, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్తికోత్సవంలో పాల్గొన్న కాట దంపతులు



**భారతీనగర్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** భారతీనగర్ 111 డివిజన్ పరిధిలోని ఎల్.ఐ.జి కమ్యూనిటీ హాల్ లో వామన బట్ల ప్రకాశ శర్మ పంతులు ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా గౌడ్. ఈ సందర్భంగా అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో వారిని ఘనంగా సన్మానించారు.

## అన్నదానం పవిత్రమైన కార్యక్రమం

### నాగారం మున్సిపల్ ఛైర్మన్ చంద్రారెడ్డి



**నాగారం, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్ని దానాల కన్నా అన్న దానం మిన్న అని ప్రతి అమావాస్య రోజు అన్నదానం చేయడం ఎంతో శ్రేష్ఠమైనది అని అన్నారు. ఆదివారం నాగారం లోని జనని పిల్లల దవాఖాన ప్రక్క వీధిలో నాగారం ఆర్యవైశ్య మహిళా విభాగం ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మున్సిపల్ ఛైర్మన్ చంద్రారెడ్డి హాజరై ప్రజలకు అన్నదానం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ అన్న దానం అనేది మహా దానం, అని ఇది సనాతన ధర్మ సంప్రదాయంలో ముఖ్య మైనదని, జై వాసవి మాత అంటూ భక్తి శ్రద్ధలతో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ చంద్రా రెడ్డి, వైస్ ఛైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ సుమిత్ర సురేష్, నాగారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప గడ్డలో పట్టపగలే చోరీ

### సీసీ ఫుటేజీలో రికార్డ్ అయిన నిందితుడు



**ఉప్పల్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి తాళాలు పగులకొట్టి ఎనిమిది తులాల బంగారు ఆభరణాలు, 40 వేల రూపాయల నగదు ఓ దుండగుడు ఎత్తుకెళ్లిన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ఉప్పల్ బీరప్ప గడ్డలో నివసించే సామల మధు ఇంట్లో పట్టపగలు ఎవరూ లేని సమయంలో దొంగతనం జరిగింది, దొంగ ఇంట్లోకి వెళ్లే సమయంలో సీసీటీవీ లో రికార్డ్ అయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు. క్లూస్ టీమ్ తో వేలిముద్రలు సేకరించి, నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కేజీవిబి పాఠశాలను సందర్శించిన ఆర్డిఓ



**మనోహరాబాద్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** తూప్రాన్, మనోహరాబాద్ మండలంలోని కూచారంలో కేజీబీవీ. పాఠశాలను ప్రజా పాలన దినోత్సవాలలో భాగంగా నిర్వచిస్తున్న వ్యాస రచన పోటీలను జరపగా తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ క్రమంలో పునరుత్పాదక ఇంధన వనరుల అంశంపై విద్యార్థులతో చర్చించారు. తదనంతరం కేజీబీవీ. పాఠశాలలోని వంటగదినీ పర్యవేక్షించి, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. వండిన ఆహారం రుచిచూసి వంటలో కారం ఎక్కువ అయిందని, ఇలాంటి వంటకాలతో విద్యార్థులకు వడ్డిస్తే పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుభ్రతను, నాణ్యతను పాటిస్తూ, ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. కెహెచ్ బివి గౌతమి, కేహెచ్బీవీ ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళ కౌన్సిలర్ పై టీడీపీ కౌన్సిలర్ దాడి

- టిడ్కో ఇళ్ల విషయంలో ఎమ్మెల్యే నిజానిజాలు తెలుసుకోవాలి
- దాడిని తీవ్రంగా ఖండించిన
- వైసీపీ అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** టిడ్కో ఇళ్ల విషయమై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి నిజానిజాలు తెలుసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం ప్రొద్దుటూరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే నంద్యాల వరద రాజులరెడ్డి టిడ్కో ఇళ్ల విషయమై అవగాహన లేకుండా మాట్లాడారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో పేద ప్రజల కోసం టిడ్కో ఇళ్ల పేరుతో నివాసాలు మంజూరు చేస్తూ గత ప్రభుత్వంలో వాటిని కూలద్రోసి మట్టి, ఇనుము అమ్ముకున్నారని ఆరోపించారని, కానీ ఈ విషయాన్ని తమ వైస్ ఛైర్మన్లు బంగారు రెడ్డి, ఖాజా మోహిద్దీన్, వైసీపీ కౌన్సిలర్లు ప్రతిఘటించారని వివరించారు. అదేవిధంగా ఎంఐజీ స్కీం ఇళ్ల విషయమై తమ కౌన్సిలర్ వరికూటి ఓబుళరెడ్డి లబ్దిదారులకు సమాధానం ఇవ్వాలని అధికారులను కోరితే ఎమ్మెల్యే ఆ విషయాన్ని ప్రక్క దారి పట్టించి టిడ్కో ఇళ్ల విషయం లేవనెత్తారని పేర్కొన్నారు. టిడిపి కౌన్సిలర్ ఒకరు తమ మహిళా కౌన్సిలర్ పై దాడికి యత్నించారని, ఇది సభా నియమావళికే వ్యతిరేకమన్నారు. తమ ఛైర్మన్ ఇంకా ఆ కౌన్సిలర్ ను సస్పెండ్ చేయలేదని తెలిపారు. అసలు గత టిడిపి ప్రభుత్వంలో నాలుగు వేల మంది లబ్ధిదారులకు గాను నాలుగు అపార్ట్మెంట్లను స్లాబ్ వరకు పూర్తి చేసారే కానీ తలుపులు, కిటికీలు, మరుగుదొడ్ల వంటివి కూడా పూర్తి చేయలేదని, అవి కూడా నాలుగు అపార్ట్మెంట్ లలో కలిపి 104 వరకు మాత్రమే వున్నాయని వాటిని తమ ప్రభుత్వం కూలద్రోయలేదని, అలాగే వున్నాయని వాటిని టిడిపి వారు పరిశీలించవచ్చని వివరించారు. కానీ బేస్మెంట్ లెవల్ లో వున్న వాటిని మాత్రమే తొలగించాలని వైసీపీ ప్రభుత్వం టెండర్ పిలిస్తే దాదాపు 2 శాతం లెస్ తో చక్రవర్తి అనే కాంట్రాక్టర్ కు టెండర్ దక్కిందని, అందులో దాదాపు 500 కేజీల ఇనుము వుంటే కిలో 30 చొప్పున కాంట్రాక్టర్ తీసుకోవాలని ప్రభుత్వం ప్రతిపాదించిందని, దానిలో కూడా 150 కేజీల ఇనుము తక్కువగా వుందని తెలిపారు. కాగా ఆ స్థలం గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చేనేత కార్మికుల అపెరల్ పార్క్ కోసం కొనుగోలు చేస్తే టిడిపి ప్రభుత్వం పేదల ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన నేపథ్యంలో ఆ భూములిచ్చిన రైతులు కోర్టును ఆశ్రయించారన్నారు. కాగా అక్కడ ఎంఐజీ స్కీం క్రింద ఇళ్లు తీసికొని 10 నుండి 30 శాతం డబ్బు చెల్లించిన లబ్ధిదారులు వున్నారని వివరించారు. ప్రస్తుతం జాయింట్ కలెక్టర్ ఆదేశాలతో అక్కడ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విషయంలో లబ్ధిదారులు దిగులు చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. తాము ప్రతిపక్షంగా టిడిపితో పోరాడితే, అధికారంలో వుండి టిడిపి వారిని గౌరవించామని, గత కౌన్సిల్ లో టిడిపి నుండి ఒకే కౌన్సిలర్ గెలిస్తే సోదరిగా ఆదరించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైస్ ఛైర్మన్ ఖాజా మోహిద్దీన్, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, జయంతి, గుర్రం లావణ్య, సత్యం, గరిశపాటి లక్ష్మిదేవి, నాగేంద్ర, సుబ్బారెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, నాయకులు గంజికుంట ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# హోమియోతో దీర్ఘకాల వ్యాధులకు చికిత్స

- సైడ్ ఎఫెక్ట్స్ అసలే ఉండవని భరోసా
- డాక్టర్.విక్రాంత్ తేజ



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్య విధానం హోమియో అని, ఎటువంటి వ్యాధి నైనా శాశ్వత నివారణ మార్గం హోమియోతో సాధ్యమని ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ విక్రాంత్ తేజ తెలిపారు. ఆదివారం ఆయన నిఘా ప్రతినిధితో మాట్లాడుతూ తాను ఆయుష్ కేంద్రం, ముంబాలు ఎకి చెందిన సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ హోమియోపతి అండ్ రీసర్చ్ లో పనిచేసి కరోనా పాజిటివ్ వచ్చినవారికి సైతం వైద్య సేవలందించి ఆరోగ్యాన్ని మెరుగుపరచినట్లు వివరించారు. ఈ వైద్యానికి దాదాపు 300 సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. జర్మన్ దేశానికి చెందిన డాక్టర్ శామ్యూల్ హానిమన్ ఈ వైద్యాన్ని కనుగొన్నాడని అప్పటి నుంచి రూపాంతరం చెందుతూ ప్రస్తుతం సమాజంలో రెండవ స్థానంలో ఉందని చెప్పారు. మొదటి స్థానంలో అల్లోపతి ఉందన్నారు. ఈ మందులు వాడడం వల్ల ఎలాంటి సైడ్ఎఫెక్ట్స్ రావన్నారు. గర్భస్థ శిశువు నుండి తల్లులు ఈ మందులు వాడి ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. సుఖ ప్రసవానికి కూడా ఈ మందులు ప్రయోజనమన్నారు. హోమియో మందులకు తల్లిపాలను ఉత్పత్తిచేసే గుణం ఉందన్నారు. బాలింత సమయంలో రక్తశ్రావాన్ని క్రమబద్ధీకరించి రక్తహీనత లేకుండా చేస్తుందని తెలిపారు. మొలలు, క్యాన్సర్ గడ్డ, బిపి, షుగర్, జన్యుపరమైన వ్యాధులను నయం చేయవచ్చన్నారు. బిపి, షుగర్, థైరాయిడ్, ఒబెసిటికి జీవితాంతం మందులు వాడాల్సిన అవసరం ఉండదని కోర్సు అనంతరం పూర్తిగ నయం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ విధానం కేవలం హోమియో వైద్యం ద్వారానే సాధ్యమన్నారు. మనుషులు నరాల బలహీనత వల్ల మానసిక ఆందోళనకు గురి అవుతారని హోమియో మందుల వల్ల నరాల బలహీనతను తగ్గించవచ్చన్నారు. ఆరు నెలల నుంచి సంవత్సరంలోగా ఈ మందుల వల్ల పక్షవాతాన్ని నయం చేయవచ్చన్నారు. వారం నుండి నెలలోపు ఈ మందుల వాడకం వల్ల టిబిని నయం చేయ వచ్చన్నారు. చర్మ వ్యాధులకు, వెంట్రుకల సమస్యలకు, ఆలర్జికి, కీళ్ల నొప్పులు, శ్వాసకోస డాక్టర్ విక్రాంత్ తేజ సంబంధిత వ్యాధులు, గ్యాస్ట్రబుల్ లాంటి జీర్ణాశయాంతర వ్యాధులు, స్త్రీ పురుష సంబంధిత వ్యాధులు, నరాల సంబంధిత వ్యాధులకు హోమియోలో మందులున్నాయని వివరించారు. మందుల నాణ్యతలో రాజీ పడకుండా జర్మనీ కంపెనీకి చెందిన అత్యాధునిక మేలు రకానికి చెందిన మందులు మాత్రమే వాడుతున్నానని స్పష్టం చేశారు. కావున ప్రతీ ఒక్కరు అపోహాలు వీడి హోమియో మందులతో ప్రయోజనం పొందాలని సూచించారు.



అంబర్ పేట ఆజాద్ నగర్ అండ్ ప్రేమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఆదివారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా పాషా భాయ్, వర్కింగ్ ప్రెసిడెంట్- కారంగుల లింగారావు, ప్రధాన కార్యదర్శిగా న్యాయవాది వి.రఘు ఎన్నికయ్యారు.

*-అంబర్ పేట్ డిసెంబర్ 1(నిఘా న్యూస్):*

## గ్రామానికి శాపంగా మారిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

### వీధి దీపాలు ఇలా ఉంటే వెలిగేది ఎలా..!

### సమస్యపై స్పందించని అధికారులు

**కరీంనగర్ రూరల్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంతెంత అభివృద్ధి పతన ముందుకు సాగుతుందో అంతగా సమస్యల భారిన పడుతుంది. ఇప్పటికే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం చాలా చోట్ల సిసి రోడ్లను తవ్వడం వల్ల వాహన దారులు సతమతం అవుతున్న విషయం తెలిసిందే. అదలా ఉండగా కరీంనగర్, పెద్దపల్లి హైవే వైపు నుండి బొమ్మకల్ గ్రామానికి వెళ్లు రోడ్డుపై ఉన్న సెంట్రల్ లైటింగ్ కరీంనగర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటుచేసి ఏడాది కూడా పూర్తి కాలేదు. కానీ అవి ప్రారంభించిన రెండు మూడు నెలలు మాత్రమే పనిచేశాయి. ఆ తర్వాత అవి వెలుగక పోవడంతో గ్రామ ప్రజలకు, ముఖ్యంగా కాలేజి వెళ్లి వచ్చే విద్యార్థినులకు, అక్కడికి దగ్గరలో ఉన్న కాలేజి లకు కూడా తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గ్రామ ప్రజలు వీధి దీపాలు వెలగడం లేదని గ్రామ పంచాయతీ కార్యదర్శికి విన్నవిస్తే అది మున్సిపల్ పరిధిలో ఉంది తనకేం తెలీదని చెప్పగా, గ్రామస్తులు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి సంబంధిత అధికారిని కలసి సమస్య చెప్పుకోగా అది కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల జరిగిందని, మేం చర్యలు తీసుకుంటామని చెప్పి అక్కడ నుండి పంపివేశారని గ్రామస్తులు తెలిపారు. కాంట్రాక్టర్ అధికారుల సంగతి ఎలా ఉన్నా బొమ్మకల్ గ్రామంలో మాత్రం సాయంత్రం అయిందంటే చాలు చీకటిలో ప్రయాణం చేయాల్సి వస్తుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ చీకటి వల్ల వాహనదారులకు ఇబ్బంది జరిగి స్వల్ప ప్రమాదాలు జరిగిన దాఖలాలు కూడా ఉన్నాయని, తమ గోడు విని తీర్చే వారు లేరని గ్రామస్తులు తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని తమకు వీధి దీపాలు పనిచేసేలా చూడాలని కోరారు.

# రామంతాపూర్ లో పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు



**రామంతాపూర్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు పోలీసు కిష్టయ్య 15వ వర్ధంతి కార్యక్రమాన్ని రామంతపూర్ లో మహాత్మా జ్యోతిరావు పూలే సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వర్ధంతి కార్యక్రమంలో గంగపుత్ర సంఘం దీటి మల్లయ్య, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఎం.జగదీష్, సిపిఎం నాయకులు వై వెంకటేశ్వర్లు, రజక సంఘం నాయకులు బి.దానయ్య, బీజిత్తు, వివిధ సంఘాల నాయకులు పి.శంకరయ్య, మల్లేష్, కే.లక్ష్మణ్, జి.సురేష్, మోహన్, రాజ్ పాల్ ముదిరాజ్, రాజేష్, జి.శంకరయ్య, చందు ముదిరాజ్, నవీన్, మంజునాథ్, బి.నరసింహ తదితరులు పాల్గొని పోలీస్ కిష్టయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే సంఘం అధ్యక్షులు, రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం, సామాజిక న్యాయం కోసం పోలీస్ కిష్టయ్య తన ప్రాణాలను బలి ఇచ్చి ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. కిష్టయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా పెట్టాలని డిమాండ్ చేశారు. ఆయన జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఆయన కాంస్య విగ్రహాన్ని ట్యాంక్ బ్యాండ్ పై ఏర్పాటు చేయాలని, పోలీస్ రంగంలో ఉత్తమ సేవలు అందించే పోలీసులకు కిష్టయ్య పేరుతో అవార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నేతలు పెద్దయ్య సంఖ్యలో పాల్గొన్నారు.

### వైభవంగా లక్షార్చన మహోత్సవం..

# రెండు వేల మంది అయ్యప్పస్వామి దీక్షదారుల పూజలు, అర్చన





**ప్రొద్దుటూరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** పెన్నానది తీరంలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా అయ్యప్ప స్వామి లక్షార్చన మహోత్సవం నిర్వహించారు. ఉదయం స్వామి, ఉత్సవమూర్తికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. గణపతి, సుబ్రమణ్య, అయ్యప్ప, వెంకటేశ్వర హోమాలను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించి పూర్ణాహుతిని సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా రూపొందించిన సెట్టింగ్లో గణపతి, అయ్యప్పస్వామి, లక్ష్మిదేవి ఉత్సవ మూర్తులను కొలువుదీర్చారు. సుమారు 2 వేల మంది అయ్యప్పస్వామి దీక్షదారులు లక్షార్చన మహోత్సవంలో పాల్గొన్నారు. పసుపు, కుంకుమ, పూలు, భస్మం, పూజా ద్రవ్యాలతో లక్షసార్లు స్వామివారిని మనసారా అర్చించి శరణు వేడారు. దీక్షదారులు చేసిన లక్షార్చన పూజా ద్రవ్యాలను అయ్యప్ప స్వామి చెంత ఉంచారు. అయ్యప్పస్వామి మూల విరాట్ కు భస్మాభిషేకం, గంధాభిషేకం, నెయ్యాభిషేకం, కుంకుమాభిషేకం, గోక్షీరాభిషేకం వంటి అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు చేసిన శరణు ఘోషతో ఆలయం శబరిమలై సన్నిధానాన్ని తలపించింది. అయ్యప్ప దీక్షదారులు కలశాన్ని అయ్యప్ప నామ స్మరణల మధ్య ఊరేగించారు. కలశంలోని పూజా ద్రవ్యాలతో స్వామివారిని అభిషేకించారు. అలాగే అమృతేశ్వరస్వామికి, ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తి పీఠాలకు ప్రత్యేక పూజలతో పాటు అలంకరణ చేశారు. దాదాపు 35వేల మంది భక్తులకు లక్షార్చన మహోత్సవం సందర్భంగా స్వామి అయ్యప్ప సేవా సంఘం వారు అన్నప్రసాదాన్ని అందించారు. 45 వేల మంది పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆర్పిఈ, ఆర్టీడీ, అయ్యప్పదీక్షదారులు, వాలంటీర్లు దాదాపు 500 మంది పైగా సేవలందించారు. పుర ప్రముఖులతో పాటు అధికారులు, ప్రజలు స్వామి వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అయ్యప్పస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. స్వామి అయ్యప్ప సేవాసంఘం అధ్యక్షుడు కొవ్వూరు రమేష్ రెడ్డి ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందించి శాలువ కప్పి సత్కరించారు. కుంకుమాభిషేకం, గో క్షీరాభిషేకం వంటి అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు చేసిన శరణు ఘోషతో ఆలయం

శబరిమలై సన్నిధానాన్ని తలపించింది. అయ్యప్ప దీక్షదారులు కలశాన్ని అయ్యప్ప నామ స్మరణల మధ్య ఊరేగించారు. కలశంలోని పూజా ద్రవ్యాలతో స్వామివారిని అభిషేకించారు. అలాగే అమృతేశ్వర స్వామికి, ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తి పీఠాలకు ప్రత్యేక పూజలతో పాటు అలంకరణ చేశారు. దాదాపు 35 వేల మంది భక్తులకు లక్షార్చన మహోత్సవం సందర్భంగా స్వామి అయ్యప్ప సేవా సంఘం వారు అన్నప్రసాదాన్ని అందించారు. 45 వేల మంది పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆర్పిఈ, ఆర్జేడీ, అయ్యప్పదీక్షదారులు, వలంటీర్లు దాదాపు 500 మంది పైగా సేవలందించారు. పుర ప్రముఖులతో పాటు అధికారులు, ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అయ్యప్పస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. స్వామి అయ్యప్ప సేవాసంఘం అధ్యక్షుడు కొవ్వూరు రమేష్ రెడ్డి ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందించి శాలువ కప్పి సత్కరించారు. కుంకుమాభిషేకం, గో క్షీరాభిషేకం వంటి అభిషేకాలు చేసి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు చేసిన శరణు ఘోషతో ఆలయం శబరిమలై సన్నిధానాన్ని తలపించింది. అయ్యప్ప దీక్షదారులు కలశాన్ని అయ్యప్ప నామ స్మరణల మధ్య ఊరేగించారు. కలశంలోని పూజా ద్రవ్యాలతో స్వామివారిని అభిషేకించారు. అలాగే అమృతేశ్వర స్వామికి, ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తి పీఠాలకు ప్రత్యేక పూజలతో పాటు అలంకరణ చేశారు. దాదాపు 35 వేల మంది భక్తులకు లక్షార్చన మహోత్సవం సందర్భంగా స్వామి అయ్యప్ప సేవా సంఘం వారు అన్నప్రసాదాన్ని అందించారు. 45 వేల మంది పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆర్పిఈ, ఆర్జేడీ, అయ్యప్పదీక్షదారులు, వలంటీర్లు దాదాపు 500 మంది పైగా సేవలందించారు. పుర ప్రముఖులతో పాటు అధికారులు, ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అయ్యప్పస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. స్వామి అయ్యప్ప సేవాసంఘం అధ్యక్షుడు కొవ్వూరు రమేష్ రెడ్డి ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందించి శాలువా కప్పి సత్కరించారు. టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు టంగుటూరి మారుతి ప్రసాద్, స్వామి అయ్యప్ప సేవాసంఘం వైస్ ప్రెసిడెంట్ నారాయణ, కార్యదర్శి సతీష్, ట్రెజరర్ టంగుటూరి వినోద్ కుమార్, పిఆర్ఓ ధారా సంంతోష్ అయ్యప్పస్వామి, అమృతేశ్వరస్వామి ఆలయ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన మంత్రి

### మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు



**శ్రీకాకుళం, డిసెంబరు 1 (నిఘా న్యూస్):** ప్రజా సమస్యలు పరిష్కరానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో ఆదివారం ప్రజల నుంచి వినతులు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు కార్యకర్తలు,నాయకులకు హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి వివిధ శాఖల అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రజలు వినతులు అందజేశారు. పింఛన్లు,గృహాల కోసం,డ్రైన్లు,రోడ్ల నిర్మాణం కోసం వినతులు పెద్ద ఎత్తున అందాయి. జనవరి నెల నుంచి నూతన పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు తెలిపారు. అధికారులు వచ్చినప్పుడు వివరాలు సమర్పించండి. నూతన ఇళ్లు, జనవరి నెలలో కొత్త పింఛన్లు మంజూరు కోసం దరఖాస్తు చేసుకునే అర్హులంతా అధికారులు మీ గ్రామాల్లో పర్యటించినప్పుడు వివరాలు అందజేయాలని ప్రజలకు సూచించారు. ప్రతి గ్రామానికి అధికారులు వచ్చి యాప్ లో నమోదు చేసుకుంటారని తెలిపారు. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, టెక్కలి,సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, నందిగాం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు మంత్రిని కలిశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వివిధ సమస్యలపై మంత్రిని కలిసి తమ వినతులు అందజేశారు.

## శ్రీ శివశంకర దేవాలయంలో అన్నదానం



**ఉప్పల్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ఉప్పల్ లోని శ్రీ శివశంకర మహోమ్మాయి దేవాలయంలో కార్తీక మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహోమ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ, అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి, బిక్ష పతి,రాజు గోపాల చారి,శ్రీను,పల్లెర్ల గోపి, చోల్లెటి బ్రహ్మ చారి, పురుషోత్తం, శ్రీనివాస్,శ్రీధర్,రాజ మల్లేశ్ చారి,గొంగులురి శ్రీనివాస్ శర్మ, శమిర్ పేట ధర్మ రెడ్డి, హనుమంతు రెడ్డి,మంకాల్ లక్ష్మణ్,ఎసురి యాదగిరి, పాలకుర్ష నాట్ రాజ్,దిలీప్, బజార్ జగన్నాథ్ గౌడ్,దేవేందర్ రెడ్డి,పిల్లి నాగరాజు,పిట్టల రాం చందర్,శ్రీనివాస్ రావు,రాజేందర్ గౌడ్, సంతోష్, సాయి, శివ, ఉపేందర్, బింగి దశరథ్ గౌడ్,శ్రీకాంత్ చారి,నర్సింగ్ రావు, మల్లేశ్, ముదిగొండ రవి,జంగయ్య,అనిల్ రెడ్డి, చిరంజీవి,సింగారం కార్తిక్, తురాయి దాస్,మహేందర్, కృష్ణ, నరసింహ చారి, బాల్ రాజు, కృష్ణ,మోహన్ రెడ్డి,పసుపు నెటి రమేష్, ప్రశాంత్ కుమార్, పవన్ కుమార్,వెంకటేశ్,భవాని శంకర్, సాయిరాం, గౌతమ్ చారి, సంతోష్ కుమార్,అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు ప్రదానం

### ప్రధానోపాధ్యాయులు ఎం.డి.షరీఫ్



**తాండూరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకుని బషీరాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు ఎం.డి షరీఫ్ వెల్లడించారు. వ్యాసరచన పోటీ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 63 మంది బాల బాలికలు పాల్గొన్నారని తెలిపారు. వ్యాసరచన పోటీ అనంతరం ప్రతిభ కనబరిచిన బాల బాలికలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాసరచన పోటీలు నిర్వహించడంతో విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యత స్థాయి తెలుస్తుందని వివరించారు. అదేవిధంగా విద్యార్థులలో సైతం ఆత్మస్థైర్యం పెరుగుతుందని స్పష్టంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.-

## రెడ్డి సంఘం అధ్యక్షులుగా రామకృష్ణా రెడ్డి



**రామడుగు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామాలలోని శ్రీ వీరాంజనేయ రెడ్డి సంఘం కాలపరిమితి ముగిసినందున నూతన కమిటీ కోసం ఆదివారం ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ముగ్గురు పోటీ పడగా 198 ఓట్లకు గాను 183 ఓట్లు పోలయ్యాయి. పొలైన ఓట్లలో 56 ఓట్ల మెజారిటీతో పీచు రామకృష్ణారెడ్డి అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డారు. మిగతా కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా ముదిగంటి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కర్ర విద్యాసాగర్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా చాడ గంగారెడ్డి, కోశాధికారిగా చాడ దామోదర్ రెడ్డి, కమిటీ సభ్యులుగా ఎడవల్లి రాజిరెడ్డి, మిరియాల సత్యనారాయణ రెడ్డి, పబ్బతి మల్లారెడ్డి, చాడ హనుమంత రెడ్డి, ఎడవల్లి మహిపాల్ రెడ్డి దాసరి నారాయణరెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘ నూతన భవన నిర్మాణం కోసం తన వంతు సాయంగా 50 వేల రూపాయలను ప్రకటించారు. రెడ్డి సంఘం అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానని తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం



**మేడిపల్లి, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** అమావాస్య పురస్కరించుకుని పీర్జాదిగుడ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ లో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఫౌండర్ చైర్మన్ రాజు ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నగర మేయర్ అమర్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీర్జాదిగూడలో ఆర్యవైశ్య సంఘం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు భీంరెడ్డి నవీన్ రెడ్డి, మద్ది యుగేందర్ రెడ్డి, నాయకులు దర్గదయాకర్ రెడ్డి, పప్పుల అంజిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎం.సత్యవర్ధన్ రాజు, ప్రధాన కార్యదర్శి చిలుకూరి రమేష్, కోశాధికారి ఓంకార్, బిజ్జుల శ్యాం, రమణ, ధనుంజయ్, బాలకృష్ణ, అనిల్సునీల్, బద్రారావు, చింత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టన్న వర్ధంతిని అధికారికంగా జరపాలి



- ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహం నెలకొల్పాలి
- జిట్టవేణి రాజు ముదిరాజ్

**రామడుగు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** మలిదశ తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు పోలీస్ కిష్టన్నగా పిలవబడుతున్న పుట్టకొక్కుల కిష్టయ్య ముదిరాజ్ వర్ధంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జరపాలని రామడుగు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు జిట్టవేని రాజు ముదిరాజ్ డిమాండ్ చేశారు. పోలీస్ కిష్టన్న 15వ వర్ధంతిని పురస్కరించుకొని రామడుగు మండల కేంద్రంలో ముదిరాజ్ కుల బాంధవులతో కలిసి కిష్టన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలిదశ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధనలో భాగంగా 18 సంవత్సరాల పాటు పోలీస్ కానిస్టేబుల్ గా అత్యంత ప్రతిభవంతంగా పనిచేసి ప్రతిష్టాత్మక ఉమేష్ చంద్ర స్మారక అవార్డుతో పాటు 15 సార్లు ప్రశంసా పత్రాలు అందుకున్న కిష్టన్న తెలంగాణ ఏర్పాటు సాధ్యం కాదేమోనన్న బాధతో తన సర్వీస్ రివాల్వర్ తో ఆత్మ బలిదానానికి పూనుకున్నారని తెలిపారు. కిష్టన్నకు ఎలాంటి ఆర్థిక మానసిక సమస్యలు లేకపోయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో తొలి అమరుడు గా చరిత్రలో నిలిచిపోయారన్నారు. పోలీస్ కిష్టన్న బలిదానం కామారెడ్డి లోని మారుమూల ప్రాంతంలో చోటు చేసుకోవడంతో రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకోక పోవడంతో పాటు మీడియా దృష్టిని ఆకర్షించలేదని, అందువల్లనే శ్రీకాంత్ చారి ఆత్మార్పణ ఘటన తొలి అమరునిగా ప్రభుత్వ రికార్డుల్లో నమోదయిందన్నారు. ఇకనైనా ప్రభుత్వం పోలీస్ కిష్టన్నను తొలి అమరునిగా నమోదు చేసి, ట్యాంక్ బండ్ పై ఆయన విగ్రహం నెలకొల్పి, అధికారికంగా కిష్టన్న వర్ధంతిని జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్తులు మామిడి కుమార్ సామంతుల తిరుపతి సామంతుల కార్తీక్, బాసవేని శ్రవణ్ కుమార్ నీలం దేవయ్య, బాసవేని మధు, జిట్టవేణి హనుమంతు, మామిడి అంజయ్య, మామిడి కొండయ్య, జిట్టవేణి మల్లయ్య, మన్నె రవి, బసరవేని కళ్యాణ్, దండవేని తిరుపతి, బినవేని మల్లేశం, గ్రామస్తులు ఎడవల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## సింహగర్జనకు తరలిన బోడుప్పల్ మాలలు



- వర్గీకరణ పేరుతో ఎస్సీ జాతిని విడగొట్టడానికి కుట్ర
- బోడుప్పల్ కార్పోరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్

**మేడిపల్లి, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** మనువాదులు ఎస్సీ వర్గీకరణ పేరుతో విడగొడుతున్నారని కార్పోరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్ అన్నారు. ఆదివారం బిఎంసి నుండి కార్పోరేటర్ బోమ్మక్ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాలల సింహ గర్జనకు తరలి వెళ్ళారు. ఈ సంధర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ మాల, మాదిగ ఎస్సీ కులాలన్నీ కలిసి ఉంటే రాజ్యం వస్తుందని, విడిపోతే చెడిపోతామన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి విరుద్ధమని, 341 ఆర్టికల్ రద్దు చేసే అధికారం సుప్రీంకోర్టుకు లేదన్నారు. పార్లమెంట్ ఉభయ సభలో చట్టం చేసిన తర్వాత జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మకు రమేష్, జక్కుల రాములు, తాల్కా శత్రజ్ఞ, గోపు రాము, బిక్షపతి, కుతాడి నర్సింగ్ రావు, నాగభూషణం, అల్లె సుధాకర్, యూత్ నాయకులు రాహూల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత బ్రహ్మచారి ఆకస్మిక మృతి

### సంతాపాన్ని తెలియజేసిన హర్యానా గవర్నర్ దత్తాత్రేయ



**అంబర్ పేట, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ కు చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పడకంటి బ్రహ్మచారి ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఓబిసి నాయకుడైన బ్రహ్మచారి గతంలో భారతీయ జనతా పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేశారు. మాజీ ఎమ్మెల్యే దివంగత అలె నరేంద్ర శిష్యుడైన బ్రహ్మచారి ఒకసారి అంబర్ పేట డివిజన్ నుంచి కార్పొరేటర్ గా పోటీచేసి ఓటమి పాలయ్యారు. అనంతరం బిఆర్ఎస్ లో చేరిన ఆయన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. అందరితో కలిసిమెలిసి ఉండే బ్రహ్మచారి ఆకస్మిక మృతి పట్ల బిఆర్ఎస్ బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ బ్రహ్మచారి కుమార్తె హరి ప్రియతో టెలిఫోన్ లో మాట్లాడి తీవ్ర సంతాపాన్ని తెలిపారు. పడకంటి బ్రహ్మచారి మరణ వార్త తనకు తీవ్ర దుఃఖాన్ని కలిగించిందని, ఓబిసి సమస్యలపై ఆయన అనేక పోరాటాలు చేశారని, జాతీయ భావాలు కలిగిన నాయకుడని, తానూ పార్లమెంట్ సభ్యునిగా, కేంద్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహించినప్పుడు అనేక స్థానిక సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేశారని దత్తాత్రేయ గుర్తు చేసుకున్నారు. బ్రహ్మచారి మృతి అంబర్ పేట నియోజకవర్గానికి తీరని లోటు అని ఈ సందర్భంగా గవర్నర్ పేర్కొన్నారు.

## ఆరోగ్య నియమావళితో మధుమేహం దూరం

### జనరల్ మెడిసిన్ డాక్టర్ స్పందన



**హైదరాబాద్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ఆధునిక యుగంలో ఆహారపు అలవాట్లు మారడంతో పాటు, శారీరక శ్రమ తగ్గడంతో ప్రజలు మధుమేహ వ్యాధికి గురి అవుతున్నారని జనరల్ మెడిసిన్ డాక్టర్ స్పందన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని అమీర్ పేట్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్, ఆర్. ఎం. ఓ డాక్టర్ వినాయక్ రావ్ ఆధ్వర్యంలో తనతోపాటు వివిధ వైద్య విభాగాల వైద్య నిపుణులు వివిధ అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. మధుమేహ వ్యాధి లక్షణాలు తెలిపారు. అధికంగా బరువు పెరగడం, అధికంగా ఆకలి కావడం, శరీర నొప్పులు, తొందరగా నీరసం రావడం, అధిక సార్లు మూత్ర విసర్జనకు వెళ్లడం, తదితర లక్షణాలు తెలిపారు. అదేవిధంగా కారణాలు తెలిపారు. అధిక ఒత్తిడికి గురి కావడం, కొందరికి వంశపారంపర్యంగా మధుమేహ వ్యాధి సంక్రమిస్తుందని కారణాలు తెలిపారు. పైన సూచించిన మధుమేహ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే భయపడకుండా సంబంధిత వైద్య నిపుణులను సంప్రదించి, డాక్టర్ల సలహాల మేరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, డాక్టర్ల సూచనల మేరకు క్రమం తప్పకుండా మాత్రలు వాడితే మధుమేహ వ్యాధి పూర్తిగా తగ్గడానికి ఆస్కారం ఉందని ప్రజలకు భరోసా కల్పించారు. వైద్యంతో పాటు జీవన విధానంలో మార్పులు చేసుకోవాలని సూచించారు. ఫాస్ట్ ఫుడ్ ఆహార పదార్థాలు, బేకరీ ఆహార పదార్థాలు తగ్గించడం కానీ, పూర్తిగా నిషేధించడం శ్రేయస్కరమని హితబోధ చేశారు. పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా భుజించాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం కొంత సమయం వ్యాయామం చేయాలని కోరారు. వ్యాయామం చేయడంతో, మధుమేహ వ్యాధితో పాటు ఇతర వ్యాధులు దరి చేరవని వెల్లడించారు. మధుమేహ వ్యాధికి గురైన వారు తీపి పదార్థాలను నిషేధించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. మధుమేహ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే ప్రాథమిక దశలో డాక్టర్లను సంప్రదించి, డాక్టర్ల సలహా మేరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని, తగిన వైద్యం చేయించుకుంటే తొందరలోనే మధుమేహ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని ప్రజలకు భరోసా కల్పించారు.

## విభిన్న ప్రతిభా వంతులకు ఉప కరణముల పంపిణీ

### జిల్లా విభిన్న ప్రతిభావంతుల సహాయసంచాలకులు కవిత



**శ్రీకాకుళం, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ఈ నెల 3వ తేదీ మంగళవారం అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు, స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరం (కలెక్టరు ఆఫీసు రోడ్డు) శ్రీకాకుళంలో నిర్వహించబడును. నవంబర్ 20వ తేదీన డచ్ భవన మైదానము, డి.ఆర్.డి.ఎ కాంప్లెక్స్ ఎదురుగా జరిగిన జిల్లా స్థాయి ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేయబడును. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులకు అవసరమగు ఉపకరణముల పంపిణీ జరుగును. కావున జిల్లాలో గల విభిన్న ప్రతిభావంతు లందరూ సదరు వేడుకలకు హాజరు కావలసినదిగా కోరారు.

## అమావాస్య రోజు అన్నదానం ఎంతో శ్రేష్ఠం



**బాలాపూర్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** అమావాస్య రోజున అన్నదానం ఎంతో శ్రేష్టం వనస్థలిపురం ఇన్స్పెక్టర్ సీహెచ్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం అమావాస్య సందర్భంగా వాసవీ ఫ్రెండ్స్ గ్రూప్, శ్రీసాయి శాంతి సహాయ సేవా సమితి సంయుక్తాధ్వర్యంలో హస్తినాపురం దుర్గా పోచమ్మ ఆలయ ఆవరణలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజున అన్నదానం చేస్తున్న డా ఎర్రం పూర్ణశాంతి గుప్తా, వారి టీమ్ ని ప్రత్యేకంగా అభినందించారు. నిర్వాహకులు ఆయనను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.

## సింహగర్జనకు తరలిన మాలలు




**వలిగొండ, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మాలల ఆత్మగౌరవం కోసం వలిగొండ మండలంలోని అన్ని గ్రామాల నుండిమాల మహానాడు నాయకులు హైదరాబాదులో జరుగు మాలల సింహగర్జనకు తరలి వెళ్లారు. ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాలల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పేందుకే మాలల సింహంగర్జనకు వెళ్తున్నామని తెలిపారు. మాలలపై దుష్ప్రచారం చేస్తున్న మాలలు శాంతియుతంగా సభను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, ఉపాధ్యక్షులు పుర్మ అంజయ్య, బుంగ శేఖర్, ప్రధాన కాశమల్ల శేఖర్, సహాయ కార్యదర్శిలు కట్ట సురేష్, వలమల్ల బిక్షపతి, సంస్కృతిక కార్యదర్శి కూచిమల్ల కుమార్, కమిటీ సభ్యులు, జిల్లా, రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి నుండి మాలల సభకు భారీ ర్యాలీ



**మల్కాజిగిరి, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ జరిగిన మాలల సింహగర్జన సభకు మల్కాజిగిరి నుండి ఆయా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ముందుగా ఆనంద్ బాగ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి మల్కాజిగిరి చౌరస్తా మీదుగా మిర్జాలగూడ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి అనంతరం పరేడ్ గ్రౌండ్ కు మాలల సింహ గర్జన సభకు తరలి వెళ్లారు. మాల సంఘం నాయకులు ఎస్సార్ ప్రసాద్, చంద్రశేఖర్, ఇందిరా ప్రియదర్శిని, నాగరాజు, సానాది శంకర్, యాది, రాఘవన్, తదితరులు ఈ ర్యాలీ వెళ్లగా, రావుల అంజయ్య ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తా నుండి ర్యాలీగా ఆనంద్ బాగ్ చౌరస్తాకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నేరేడ్మెట్ చౌరస్తా మీదుగా పెరేడ్ గ్రౌండ్ కు తరలి వెళ్లారు. ఈ ర్యాలీలో నాయకులు ఉపేందర్ గంగాధరి కృష్ణ గణేష్ నీలం సతీష్ బండారి రవి అశోక్ తదితరులు ఆధ్వర్యంలో వెళ్లారు.

## మంత్రిని కలిసిన ఈశ్వరరావు





**శ్రీకాకుళం, డిసెంబరు 1 (నిఘా న్యూస్):** రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన పుచ్చ ఈశ్వరరావు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషని మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వం తనను గుర్తించే ప్రక్రియలో మీ కృషి ఉందని కొనియాడారు. పార్టీ కోసం కష్టబడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి, మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని మంత్రి, ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు సూరాడ మోహనరావు, ప్రధాన కార్యదర్శి కర్ని రమణ, గోవిందు పాపారావు, దున్న షణ్ముఖరావు, మదనాల జోగారావు, సత్యం, నారాయణ తదితరులున్నారు.

## ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రమేష్ కు సన్మానం



**అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్ మండలం అబ్దుల్లాపూర్ గ్రామంలో ఆదివారం జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రమేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ చెరువులు, కుంటలు కబ్జాలు కాకుండా చూడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని చెరువుకు వచ్చే కాలువలు కబ్జా కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలసిన బాధ్యత మనందరి పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

### నేడు మల్కాజిగిరి పాఠశాలలో జరుగనున్న జిల్లా స్థాయి ఫైనల్స్



**మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ప్రజా పాలన–ప్రజా విజయోత్సవాలలో భాగంగా విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని వివిధ మండలాల పరిధిలో ఉన్న విద్యార్థులకు నాడు రెన్యువబుల్ ఎనర్జీ రిసోర్సెస్ అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అందులో ప్రతి మండలంలోనూ ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయడం జరిగినది. మండలాల వారిగా బహుమతులు పొందిన విద్యార్థులు సోమవారం నిర్వహించే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొనవలసి ఉంటుంది. ఈ పోటీలు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మల్కాజిగిరిలో మధ్యాహ్నం రెండు గంటల నుండి నిర్వహించడం జరుగుతుంది. జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి తెలియజేశారు.

## మాలల సింహ గర్జనకు తరలిన నేతలు

### మేడ్చల్ మల్కాజ్ గిరి జాతీయ మాల మహానాడు సంఘం కన్వీనర్ గుజ్జుక పరశురాం



**కీసర, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** మాలల ఆత్మగౌరవ పోరాటంలో బాగంగా మాలల జెఎసి పిలుపు మేరకు హలో మాల చలో హైదరాబాద్, సికింద్రాబాద్ పట్టణంలో పెరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహ గర్జన సభకు ఆదివారం కీసర మండల అంబేద్కర్ చౌరస్తా నుండి మండల మాల సంఘం నేతలు మొదటగా బాబాసాహెబ్ అంబేద్కర్ కు పూలమాల వేసి బయలు దేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాద్గర్ పల్లి మాజీ సర్పంచ్ అక్కపల్లి అర్జున్, చీర్యాల మాజీ సర్పంచ్ పులగుర్ల లావణ్య, మేడ్చెల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల వేణు గోపాల్,మేడ్చల్ మల్కాజ్ గిరి జాతీయ మాల మహానాడు సంఘం కన్వీనర్ గుజ్జుక పరశురాం, అర్జీకే మాల సంఘం అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్, కీసర మండల అంబేద్కర్ కమిటీ సంయుక్త కార్యదర్శి బత్తుల ఆంజనేయులు, కీసర మాల మహానాడు నాయకులు గోరంటీ ప్రవీణ్, ఆర్ జి కె కాలనీ మాల సంఘం ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబ, వర్కింగ్ ప్రసిడెంట్ నాగరాజు, కోశాధికారి చెన్నయ్య, ఉపాధ్యక్షులు మేకల మహేందర్, సభ్యులు వెంకటేష్, గౌతమ్, శ్రీనివాస్, అప్పారావు, గ్యాస్‌వెంకటేష్,బిఎస్‌రావు,దుబాయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అగస్త్యేశ్వర స్వామికి సహస్రనామ భస్మార్చన



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** పట్టణ నడిబొడ్డున వెలసిన శ్రీ అగస్త్యేశ్వరాలయంలో ఆదివారం అమావాస్య సందర్భంగా స్వామివారికి ప్రదోష కాల సమయంలో పంచామృత నానావిధ సుగంధ ద్రవ్య రుద్రాభిషేక సహితముగా స్వామివారికి సహస్రనామ భస్మార్చన భస్మహారతి అమ్మవారికి కుంకుమార్చనలు ఈఓ రామచంద్రా చార్యులు, ఆలయ పాలక మండలి ఛైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి అమ్మవార్లని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# తుర్కపల్లి ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గం

### జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి

**ముస్తాబాద్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం ఆవునూర్ (తుర్కపల్లె) గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ యెలగందుల బిక్షపతి మాదిగ ఆధ్వర్యంలో మాదిగ పెద్దలు యువకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి మాదిగ మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం మాదిగలు ఐక్యమత్యంతో ఉపకులాలతో కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. 30 ఏళ్ల పోరాటం తరువాత సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన తరువాత కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం మాదిగలను మోసం చేయడమేనని ధ్వజమెత్తారు. వెంటనే రాష్ట్ర ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వర్గీకరణ కోసం ఆర్డినెన్సు తెచ్చి మాదిగలకు న్యాయం చేస్తామని చెప్పి వర్గీకరణ చేయకుండా ఉద్యోగా నియామకాలు చేయడం దారుణమన్నారు. అవునూర్(తుర్కపల్లె) గ్రామాల మాదిగలు అంత ఐక్యతగా ఉండి వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ నాయకత్వములో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన గ్రామ కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ నెలలో మండల కమిటీ నిర్మాణం కోసం గ్రామాలలో ఉన్న మాదిగలు పెద్ద ఎత్తున రావాలని పేర్కొన్నారు.నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటి అవునూర్ (తుర్కపల్లె): అధ్యక్షుడుగా అంకని అశోక్ మాదిగ,ఉపాధ్యక్షులు: నగునూరి దుర్గాప్రసాద్ మాదిగ, ప్రధాన కార్యదర్శి మచ్చ చంద్రయ్య మాదిగ, కార్యదర్శులు మల్లయ్య మాదిగ,బాలన్న మాదిగ, వెంకటేష్ మాదిగ, సంయుక్త కార్యదర్శులు భాను మాదిగ,దేవయ్య మాదిగ,కు వెంకటేష్ మాదిగ, ప్రచార కార్యదర్శులు ఎల్లం మాదిగ, ఆంజనేయులు మాదిగ,భావికాడి రాములు మాదిగ, కార్యవర్గ సభ్యులుగా: దుర్గాప్రసాద్ మాదిగ,అంకని ప్రవీణ్ మాదిగ, మాదిగ, అంకని లింగయ్య మాదిగ,గద్దరాసి భూమయ్య మాదిగ, మచ్చ రాజు మాదిగ,పెద్ద ఎల్లన్న మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ పెద్దమనుషులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# నార్త్ అల్వాల్ కాలనీలను వెంటాడుతున్న సమస్యలు

### పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యేని కలిసిన కాలనీల సంఘాల సభ్యులు

**మల్కాజిగిరి, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజక వర్గం నార్త్ అల్వాల్ 20 కాలనీలకు చెందిన కాలనీ సంఘాల సభ్యులు ఎమ్మెల్యేను కలిసారు. ఆదివారం సమస్యలతో కూడిన వినతి పత్రం ఆయన కార్యాలయంలో సమర్పించారు. అల్వాల్ ప్రాంతంలోని ఇందిరా గాంధీ విగ్రహం సర్కిల్ వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రతకు పరిష్కారం చూపాలని, ఐజి బొమ్మ నుండి మంగాపూర్ వరకు రోడ్డు విస్తరణ చేయాలని బాక్స్ డ్రైన్ పనులు అల్వాల్ హిల్స్ రోడ్డు నెంబర్ 11 నుండి సిటిజన్ కాలనీ రోడ్డు నంబర్ 3 వరకు నిర్మించాలని కోరారు. డ్రైనేజీ ఔట్లెట్ లేని ప్రాంతాలైన అల్వాల్ హిల్స్ టెంపుల్, శక్తి గణేష్ నగర్, సాయి బాబా నగర్, ప్రగతి శీల్ ఎన్క్లేవ్ ప్రాంతాలకు డ్రైనేజీ ఔట్లేట్ సమస్య పరిష్కరించాలని కోరారు. హైటెన్షన్ రోడ్డులో పంచశీల నుండి బిబి ఆర్ గార్డెన్ వరకు రోడ్డు మరమ్మతులు చేయించి, డివైడర్లు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు కు ఇరు వైపులా చెట్లను నాటడంతో కొంత వరకైనా కాలుష్యం తగ్గుతుందని కాలనీ సంఘాల నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అవసరమైన కాడ సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని అంతే కాకుండా అల్వాల్ ప్రజలకు ఎంఎంటిఎస్ ను అందుబాటులోకి రావాలని కోరుతూ సమస్యలను ఎమ్మెల్యేను దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే స్పందిస్తూ నార్త్ అల్వాల్ సొసైటీస్ అసోసియేషన్ సభ్యులు చెప్పిన సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని, అల్వాల్ సర్కిల్ సమస్యల పై ఇదివరకే బల్దియా కమీషనర్ దృష్టికి తీసుకెళ్లానని గుర్తు చేశారు. రానున్న బడ్జెట్ కేటాయింపుల్లో మన ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తుందని,ఇప్పటికే కొన్ని సమస్యల పై జిల్లా.కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లానని, అదే విధంగా మెట్రో రైల్ మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తేవడం కోసం తన ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయని చెప్పారు. ఇటీవల మెట్రో సాధన సమితి సభ్యులతో కలిసి మెట్రో యండికి వినతిపత్రం అందజేశామని త్వరలోనే అన్ని అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.



# ప్రజాపాలన విజయోత్సవాలు ప్రారంభం



**మేడ్చల్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవాలు కార్యక్రమాన్ని చైర్ పర్సన్ మర్రి దీపిక రెడ్డి, 1,12,21 వార్డులలో స్థానిక కౌన్సిలర్లు వీరమళ్ళ మానస శ్రవణ్ కుమార్ గుప్తా, బత్తుల ప్రియాంక మధుకర్ యాదవ్, నారెడ్డి కృష్ణవేణి రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేరుస్తూ ఆరు గ్యారంటీలను అమలు చేసిందని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తుందని తెలిపారు. నేడు ప్రారంభం అయిన ప్రజా పాలన విజయోత్సవాలు 9 వ తేదీ వరకు కొనసాగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో స్థానిక కౌన్సిలర్ ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్ల వెంబడి చెత్త, ముళ్ల పొదలు తొలగించడం, ప్రభుత్వ సంస్థలు, పార్కులు, బస్ స్టాండ్లు, ప్రార్ధనా మందిరాలు శుభ్రపరచడం, పిల్లలకు ఆటల పోటీలు, వ్యాస రచన పోటీలు నిర్వహించడం, మొక్కలు నాటడం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, మొదలైన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కుల గణనతో తెలంగాణా దేశానికి రోల్ మాడల్ గా మారిందని పేర్కొన్నారు. ప్రజా పరిరక్షణే ధ్యేయంగా రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ బి. నాగిరెడ్డి,నాయకులు నర్సింహా రెడ్డి, శ్రవణ్ కుమార్ గుప్తా, మధుకర్ యాదవ్, రవీందర్ రెడ్డి, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



**జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివాజీ నగర్ లో శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ అంగరంగ వైభవంగా సాయి దీప కన్నేస్వామి పూజ రమేష్ గురుస్వామి, యాక చారి గురుస్వామి, పూజారి సంపత్ సత్యనారాయణ కత్తి స్వామి ఆధ్వర్యంలో కన్నుల పండగగా అయ్యప్ప మహా పడిపూజ జరిగింది. బాలు భజన బృందం పాటలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి నాగరాజు గురుస్వామి, మణికంఠ గురుస్వామి, బాలాజీ నగర్ గురు స్వాములు, కన్నే స్వాములు, కత్తి స్వాములు, గదా స్వాములు, బాలాజీ నగర్ ప్రజలు, భక్తులు, కాలనీవాసులు పాల్గొన్నారు.**

*–జవహర్ నగర్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):*

## ట్రాక్టర్ ఢీ కొని గీత కార్మికుడి మృతి



**ముస్తాబాద్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ట్రాక్టర్ ఢీకొని గీతా కార్మికుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. చేపూరి కైలాసం అనే గీత కార్మికుడు రోజువారి లాగే కల్లు గియడానికి తన ద్విచక్ర వాహనం (ఎక్సల్ )పై వెళ్తుండగా ఆవునూర్ వెళ్లే మార్గంలో ఇటుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ అతివేగంతో నిర్లక్ష్యంగా నడిపి చేపూరి కైలాసం అనే గీత కార్మికుడిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుని కుమారుడు సంతోష్ ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గణేష్ తెలిపారు. లైసెన్సులు లేకుండా, పర్మిట్ అనుమతులు లేకున్నా నిర్లక్ష్యంతో అతివేగంగా ట్రాక్టర్ నడిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు, గ్రామస్తులు తదితరులు సంబంధిత అధికారులను కోరారు. గతంలో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయని మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు పోలీసులను కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**వరంగల్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** చిన్ననాటి స్నేహితులు 26 ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసు కున్నారు. చిన్నప్పటి జ్ఞాపకా లు నెమరు వేసుకుంటూ ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్నప్పుడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి వారిని శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించారు. ఆదివారం శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1997 – 1998 లో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చదువులు నేర్పిన గురువులను ముఖ్య అతిథులుగా పిలుచుకున్నారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకున్న మీరు ఉన్నత స్థాయికి ఎదగడం చాలా ఆనందంగా ఉందనీ, మిమ్మల్ని చూస్తుంటే మాకు గత స్మృతులు గుర్తుకొస్తున్నాయని తెలియజేస్తూ, అందరికీ ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని ప్రతి సంవత్సరం ఇదే విధంగా కొనసాగిస్తూ మీరంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థులందరూ ఒక్కొక్కరుగా వారిని పరిచయం చేసుకుంటూ వారి కుటుంబం గురించి స్నేహితులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులంతా ఆట పాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోదాటి నవీన్ నల్లిగంటి లక్ష్మణ్ మూసిని మధు అంకాల విజయ్ మండల కిరణ్ ఇనుముల రఘు దుబ్బాల సుభాష్ ముద్దం వేణు రాగి నాగరాజ్ చారి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం వన భోజనాలు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**అంబర్ పేట, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం 12వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉస్మానియా యూనివర్శిటీ ఫ్యాకల్టీ క్లబ్ లో నిర్వహించిన కార్తీక మాస వన భోజనాలు, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమం ఆద్యంతం వేడుకగా సాగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి బీసీ కమిషన్ చైర్మన్ బి.ఎస్.రాములు, అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశాలీలు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. రాజకీయంగా ఎదగాలని చెప్పారు. అంబర్ పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వన భోజనాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఆత్మీయ అతిథులుగా అఖిల భారత పద్మశాలి సంఘం ఇంజనీర్స్ విభాగ్ సంఘ్ అధ్యక్షుడు డా. పుట్ట పాండురంగయ్య, గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్ తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మార్త రమేష్, తాటికొండ వెంకట రాజయ్య, నియోజకవర్గం గౌరవాధ్యక్షుడు ఎనుగంటి నరేందర్, మాజీ కార్పొరేటర్ వనం రమేష్, మహిళా నాయకురాలు డాక్టర్ వగ్గు సమత, పోరండ్ల శారద, స్వప్న, నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ఏవీ రాజశేఖర్ తదితరులు హాజరయ్యారు. అనంతరం పది, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివకుమార్, కోశాధికారి భీమనపల్లి అశోక్, ఉపాధ్యక్షుడు ఎలగంధుల అంజయ్య, గంగిశెట్టి సత్తయ్య, కుందెన సత్యనారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శులు గంజి వెంకటరమణ, పెద్దబొమ్మ మధుసూధన్, తీగల నరేందర్, కార్యదర్శులు బోగ వెంకటయ్య, గందెమల్లి శ్రీనివాస్, గంగిశెట్టి మల్లేశ్, ప్రచార కార్యదర్శి వనం రమణ, కార్యవర్గ సభ్యులు రాజేందర్ నాగుల, ఆవుల రాములు, ఇడెం యాదగిరి, ఇడెం ధనంజయ, పులిపాటి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు పెద్దబొమ్మ దామోదర్, కాడిగె శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని శంకర్ గ్రీన్ హెూమ్స్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్తీక మాస వనభోజన మహెూత్సవ కార్యక్రమానికి పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి హాజరైన అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

*–అమీన్పూర్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):*

## సెల్ ఫోన్లతో సమయాన్ని వృధా చేయవద్దు

### విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

### ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు



**పెబ్బేరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జయరాములు ఆధ్వర్యంలో పెబ్బేరు మండల వనరుల కేంద్రం నందు వ్యాసరచన పోటీలను ఆదివారం నిర్వహించారు. ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను 40 విద్యార్థులకు నిర్వహించారు. ఇంగ్లీష్ మీడియంలో వ్యాసరచన పోటీలో విజేతలైన మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల విద్యార్థిని హాసిని, తెలుగు మీడియంలో రంగాపురం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల విద్యార్థిని రజియా బేగం విజేతలుగా నిలిచారు. విజేతలకు సత్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జయరాములు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి కష్టపడి చదవడం అలవర్చుకోవాలన్నారు. ఉన్నత లక్ష్యాలనుంచుకొని ఆ దిశగా నిరంతరం సాధన చేయాలని సూచించారు. క్రమశిక్షణతో ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చు అన్నారు. సెల్ ఫోన్లతో సమయాన్ని వృధా చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, గోపాల్ నాయక్, కమలాకర్, సాయికుమార్, శ్వేత, ఫరీదా విద్యార్థులు పాల్గొన్నారు.

## తుక్కుగూడలో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్



**పహాడీషరీఫ్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు. మరి ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం మన ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని తుక్కుగూడ మున్సిపాలిటీ చైర్మన్ హేమలత రాజు గౌడ్ అన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని10వ వార్డ్ లో ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రహదారుల్లో చెత్తను లేకుండా ఊడ్చి చేశారు. మురుగు కాలువలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా చైర్మన్ హేమలత రాజు గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్క వార్డులో సీసీ రోడ్లపై మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజు క్లీనింగ్ చేపట్టాలన్నారు. అదేవిధంగా రోడ్లపై చెత్త వేయకుండా చెత్తను సేకరించే మున్సిపాలిటీ ఆటోలో ప్రజలు చెత్తను వేయాలన్నారు. పారిశుద్ధంపై ప్రజలకు అవగాహన ఉండాలి అన్నారు. పారిశుధ్య లోపం ఉంటే ఏ సమస్యలు వస్తాయో అప్పుడప్పుడు మున్సిపల్ సిబ్బంది వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ పర్వతాలు, కౌన్సిలర్ రవి నాయక్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో ఎయిడ్స్ దినోత్సవం



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలో స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ ప్రమీలమ్మ, ఎగ్జిక్యూట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిని అవగాహనతోనే అరికట్టడానికి సాధ్యమవుతుందని చెప్పడం జరిగింది. హెచ్ ఐ వి సోకిన గర్భవతి నుంచి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించవచ్చు అని చెప్పడం జరిగింది. అలానే 25 ఎయిడ్స్ వ్యాధి గ్రహస్తులకు ఇంటికి సరిపడా నిత్యవసర సరుకులు, న్యూట్రిషన్ పౌడర్, దుప్పట్లో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సి టి సి కౌన్సిలర్ భారతి, స్టెప్స్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ భాస్కర్ మాట్లాడుతూ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేసి ప్రజలు వ్యాధులు బారిన పడకుండా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఏఆర్టిమందులుఎక్కడదొరుకుతాయి, హెచ్ఐవి/ఎయిడ్స్ ఏ విదంగా వస్తుంది, హెచ్.ఐ.వి.రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అనే విషయాలపై చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ హరీష, అవుట్ రీచ్ వర్కర్స్ దేవేంద్ర, సురేష్, సునీత, కళావతి పీర్ ఎద్యుకేటర్స్ పాల్గొనడం జరిగింది.

## రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం




**శ్రీకాళహస్తి, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలోని యువతరం సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వాన సైతం లెక్కచేయకుండా రక్తదాతలు సుమారు 100 మంది రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు, షీల్డ్ లు అందించారు. యువతరం సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ తిరుపతి రుయా హాస్పిటల్ నందు రక్త నిధి నందు అందుబాటులో రక్తం తక్కువ అవడంతో రక్తం కావాల్సిన గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు మొదలైన వాళ్ళు నానా ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేయడంతో శ్రీకాళహస్తి పట్టణంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధిక సంఖ్యలో విచ్చేసి రక్తదానం చేయడానికి ముందుకు రావడం చాలా ఆనందంగా ఉందని రక్తదానం చేయడం వల్ల ప్రాణాల్ని కాపాడిన వాళ్ళు అవుతామని కావున ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువతరం సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వీరాంజనేయ ఆలయ అభివృద్ధికి కృషి

- ఆలయ అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావాలి
- పిఎంసి మేయర్ అమర్ సింగ్



**మేడిపల్లి, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేడిపల్లి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధికి తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని మేయర్ అమర్ సింగ్ అన్నారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ అమర్ సింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ లో మేడిపల్లి శ్రీ వీరాంజనేయ అలయ పునర్నిర్మాణం, అభివృద్ధిలో దాతలు ముందుకు వచ్చి భాగస్వామ్యులు కావాలని ఆకాంక్షించారు. మున్సిపల్ పరంగా అవసరమైన చర్యలను దేవస్థానం కోసం కేటాయింపులు చేస్తామని ప్రకటించారు. అలాగే చైర్మన్ పొన్నాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమావేశంలో పలు రకాల సలహాలు సూచనలు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్పొరేటర్లు అనంతరెడ్డి అంజిరెడ్డి ఆలయానికి స్లాబ్ వేయించి ఆంజనేయ స్వామి విగ్రహాన్ని అందిస్తామని హామీ ఇచ్చారన్నారు. సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగ్యలక్ష్మి, పిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, పీఎంసీ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, కార్పోరేటర్లు ఎంపల్ల అనంతరెడ్డి, మద్ది యుగేందర్ రెడ్డి, నాయకులు పప్పుల అంజిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మధురపూడి నుంచి ముంబైకి విమాన ప్రయాణం

- తొలి సర్వీస్ 120 మందితో రముంబై కు ప్రయాణం
- డిసెంబర్ 12 నుంచి న్యూ ఢిల్లీకి నేరుగా విమాన సర్వీస్
- ఎయిర్ పోర్ట్ డైరక్టర్ జ్ఞానేశ్వర




**కోరుకొండ, డిసెంబరు 1 (నిఘా న్యూస్):** మొట్ట మొదటి సారిగా రాజమండ్రి విమానాశ్రయం నుండి ముంబై మహనగరానికి ఎయిర్ బస్ ఆపరేషన్స్ మొదలు అయినట్లు రాజమండ్రి విమానాశ్రయం ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎస్.జ్ఞానేశ్వర రావు తెలియ చేశారు. ఆదివారం సాయంత్రం ఆరు గంటలకి మధురపూడి విమానాశ్రయం నుంచి ముంబై విమాన సర్వీస్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎస్. జ్ఞానేశ్వర రావు వివరాలు తెలియ చేస్తూ ముంబై నుండి రాజమండ్రి, రాజమండ్రి నుండి ముంబై ఎయిర్ బస్ ఫ్లైట్ బయలుదేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ముంబై నుంచి 172 మంది ప్రయాణీకులతో రాజమండ్రికి రావడం జరిగిందన్నారు. అదే విధంగా తొలి సర్వీస్ లో రాజమండ్రి నుంచి ముంబై కు 120 మంది ప్రయాణించడం జరిగిందని తెలిపారు. ముంబై నుంచి రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకున్న ఇండిగో విమానానికి పైపుల ద్వారా నీటిని వెదజల్లి స్వాగతం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో విమానాశ్రయ అధికారులు, ప్రయాణీకులు పాల్గొన్నారు. డిసెంబర్ 12 న న న్యూ ఢిల్లీ నుంచి రాజమండ్రి కి నేరుగా" 6 ఈ 364 " ఇండిగో విమాన సర్వీస్ ఉదయం 7.30 గంటలకు బయలు దేరి రాజమండ్రికి ఉదయం 9.45 కు చేరుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. డిసెంబర్ 12 ఉదయం 10.30 కు రాజమండ్రి నుంచి బయలుదేరి న్యూ ఢిల్లీ కి మ.1.00 గంటకి చేరుకుంటుందని తెలిపారు. న్యూ ఢిల్లీ – రాజమండ్రి మధ్య ప్రయాణ సమయం రెండు గంటల 15 నిమిషాల వ్యవధి పడుతుందని ఎయిర్పోర్ట్ డైరెక్టర్ ఎస్.జ్ఞానేశ్వర రావు పేర్కొన్నారు.

# ప్రజల ఆకాంక్షలు నెర వేరాలంటే.. వామ పక్షాలు గెలవాలి

### నిత్య జీవిత సమస్యలపై పోరాడేది కమ్యూనిస్టులే..

### సిపిఎం జిల్లా కార్యదర్శిగా జి.చంద్రశేఖర్.




**కడప, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** కడప స్థానిక ఆర్.కె.నగర్ లోని కామ్రేడ్ సీతారాం ఏచూరి భవనం నందు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప నగర కమిటీ 6 వ మహాసభలు కామ్రేడ్ కే.శ్రీనివాస్ రెడ్డి, షేక్.జమీల, పి.చంద్రారెడ్డి, అధ్యక్షులుగా ప్రారంభమైంది. మహాసభలను సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రారంభించి మాట్లాడుతూ వామపక్షాలకు, ఎన్నికల శక్తికి మధ్య భారీ అంతరం ఏర్పడిందని, ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే వామపక్షాలు గెలవాలని, ప్రజల నిత్యజీవిత సమస్యపై పోరాడేది సిపిఎం ఒకటే అన్నారు. కమ్యూనిస్టుల అభిప్రాయాలను ప్రజల ఆహ్వానిస్తున్నారని, వర్గ దృక్పథంతో ప్రజల ఆలోచనలు రాజకీయ శక్తిగా మార్చాల్సిన బాధ్యత సిపిఎం సభ్యులపై ఉందన్నారు. కడప నగరం సమగ్రాభివృద్ధికి సిపిఎం కార్యకర్తలు ప్రజల వద్ద వెళ్లి సమీకరించి, ప్రజా పోరాటాలో భాగస్వాములు చేసి, ప్రభుత్వాలపైన వత్తిడి తీసుకురావాలన్నారు. ఈ మహాసభల్లో సిపిఎం నగర కార్యదర్శి ఏ.రామ్మోహన్ గడిచిన మూడు సంవత్సరాల కార్యక్రమాలు రిపోర్టు ప్రవేశపెట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐ.ఎన్. సుబ్బమ్మ, జీ.శివకుమార్ పాల్గొని మాట్లాడారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సిపిఎం సీనియర్ నాయకులు వెంకటాద్రి జెండా ఆవిష్కరణ చేశారు. సిపిఎం నగర నాయకులు వెంకటేశ్వర్లు, రామకృష్ణారెడ్డి, రవి, వెంకటసుబ్బయ్య, గోవిందు, తదితరులు సమగ్ర అభివృద్ధిపై తీర్మానాలు ప్రవేశపెట్టారు. నగరంలోని పేదలు నివశించే ప్రాంతాలైన ఆర్.కె. నగర్, భగత్ సింగ్ నగర్, సుందరయ్య నగర్, తదితర ప్రాంతాలకు కనీస మౌలిక సౌకర్యాలు కల్పించాని, బుగవంక ఆధునీకరణకు నిధులు కేటాయించాలని, నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, కడప కార్పొరేషన్ లో పారిశుద్ధ కార్మికుల సంఖ్య పెంచాలని, మంచినీటి సమస్యలను శాశ్వత ప్రాతిపదికగా పరిష్కరించాలని, ప్రభుత్వ భూములను కబ్జాల నుండి కాపాడాలని నిర్మాణాల ఆమోదించి భవిష్యత్తు కార్యక్రమాన్ని ఉద్యమాలను ప్రకటించారు.

# రాజ్యాంగ స్ఫూర్తితో సామాజిక న్యాయాన్ని సాధిద్దాం

### భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్



**భువనగిరి, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ స్ఫూర్తితో అణగారిన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం సాదిద్దామని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. ఈరోజు స్థానిక బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ పుస్తకాల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తర్వాత అణగారిన వర్గాల ప్రజలకు అన్ని రంగాలలో హక్కులు, అవకాశాలు దక్కుతున్నాయని ఇందుకోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదని అన్నారు. బానిస వ్యవస్థ నుండి విముక్తి చేసి విద్యా, ఉద్యోగ, రాజకీయ, రంగాలలో సమాన అవకాశాలు కల్పిస్తే పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికి కూడా అంతరాలు ఉన్నాయని ఇకనైనా సామాజిక న్యాయం దిశగా అడుగులు వేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొత్నక్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, ప్రజా పర్యవేక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాగరం శంకర్, పూలే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ప్రతినిధి బానోతు భాస్కర్ నాయక్, గ్యాస్ చిన్న, నీలం నర్సింహ లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు కిష్టన్న వర్ధంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్, 1 డిసెంబర్ (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మలిదశ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి కార్యక్రమాన్ని హెచ్ఎంటి కాలనీ పోచమ్మ టెంపుల్ వద్ద ఘనంగా నిర్వహించారు. పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ ఒక ప్రభుత్వ ఉద్యిగిగా పోలీస్ డిపార్ట్మెంట్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ తెలంగాణ మలిదశ ఉద్యమం కొనసాగుతున్న తరుణంలో తన చుట్టూ తెలంగాణ ఉద్యోగులకు జరుగుతున్న అవమానాలను సమైక్య వాదుల అణచివేతలను, కుట్రలను భరించలేక కలత చెంది నాఊపిరి పోయినాసరే తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోయాలనుకున్నడు పోలీస్ కిష్టయ్య తన సర్వీస్ రివాల్ వార్ తో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నడు ఆరోజు తెలంగాణ వ్యాప్తంగా తెలంగాణ వాదుల గుండెల్లో మంటను రేకెత్తించింది ఉద్యమం ఉవ్వెత్తుతున్న ఎగిసింది అగ్నికీలలై ఎగిసి పడింది తెలంగాణ ఉద్యమం పోలీస్ కిష్టయ్య ఆత్మార్పణంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిందని చెప్పక తప్పదు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘ సభ్యులు ప్రభుత్వానికి పోలీస్ కిష్టయ్య వర్ధంతినీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ 15వ వర్ధంతి కార్యక్రమాన్ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించి పోలీస్ కిష్టయ్యకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం ముదిరాజ్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దొంతుల రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించాబడింది ఈ కార్యక్రమానికి తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, ఈ కార్యక్రమానికి దానికి బిఆర్ఎస్ నాయకులు మేడ్చల్ జిల్లా ఫిషరీస్ డిపార్ట్మెంట్ చైర్మన్ మన్నె రాజు ముదిరాజ్, బిజెపి నాయకులు గరిగే శేఖర్ ముదిరాజ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు ధమ్మని. కుమారస్వామి ముదిరాజ్, గాజులరామారం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యాదగిరి ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు పందుగ వెంకటేష్ ముదిరాజ్, కోల రవీందర్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం మహిళా నాయకురాలు పద్మక్క ముదిరాజ్, రామకృష్ణ, టి.బాల్ రాజు ముదిరాజ్, ఎ.శ్రీనివాస్, సుగ్రీవుడు ముదిరాజ్, పాండురంగ ముదిరాజ్, దమ్మని యశ్వంత్ ముదిరాజ్, ముదిరాజ్ సంగం సభ్యులు జిల్లా కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ప్రోత్సహించడం హర్షణీయం

### ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ప్రతిభ కలిగిన రెడ్డి విద్యార్థులను ప్రోత్సహించడంహర్షణీయమని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రెడ్ల కళ్యాణ మండపంలో ప్రతిభ కలిగిన రెడ్డి విద్యార్థులకు రెడ్డి సేవా సంఘం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా స్కాలర్షిప్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన రెడ్డి విద్యార్థులను ప్రోత్సహించడం ఆనందకరమన్నారు. ఈ విధంగా విద్యార్థులను ప్రోత్సహించడం వలన వచ్చే సంవత్సరం మరింత మంది విద్యార్థులు ఏకాగ్రతతో చదివే అవకాశం వుంటుందని వివరించారు. ఇటువంటి కార్యక్రమానికి దాతలు సహకరించడం ఆనందకరమన్నారు. మొత్తం 58 మంది విద్యార్థులకు దాదాపు 7,65,000 రూపాయలనగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడు డాక్టర్ నాగదస్తగిరి రెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, ఉపాధ్యక్షులు డి. రామిరెడ్డి, శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ వై. వి. రామమునిరెడ్డి, సభ్యులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, పోరెడ్డి నరసింహారెడ్డి, కల్లూరు వెంకట్ రెడ్డి, చెన్నారెడ్డి, మాధవ రెడ్డి (రిలయన్స్), అట్ల నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకు దక్కిన అరుదైన గౌరవం

### బొల్లమల్ల నర్సింగ్ రావుకు గౌరవ డాక్టరేట్



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కు చెందిన నర్సింగ్ సామాజిక సేవలను గుర్తించిన అమెరికన్ యూనివర్సిటి ఫర్ గ్లోబల్ పీస్ ముంబైలో ప్రొఫెసర్ మధు కిషన్ చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు పొందిన నర్సింగ్ రావునిస్వార్థ సమాజ సేవకుడికి అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ సమాజ సేవకులు, మాల మహానాడు రాష్ట్ర సెక్రటరీ జనరల్, బొల్లమల్ల నర్సింగ్ రావు చేస్తున్న సామాజిక సేవలను అమెరికన్ యూనివర్సిటి ఫర్ గ్లోబల్ పీస్ గుర్తించింది. మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో అమెరికన్ యూనివర్సిటి ఫర్ గ్లోబల్ పీస్ అంబాసదర్, చైర్మన్ అండ్ చీఫ్ రెక్టర్ ఆఫ్ ఏయుజీపీ, ఎమినెంట్ సైంటిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ మధు క్రిషన్ చేతుల మీదుగా బొల్లమల్ల నర్సింగ్‌రావు ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డు పొందారు. హెూలిస్టిక్ మెడిసిన్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ దీపక్ రౌత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ డాక్టర్ మధు క్రిషన్‌తో పాటు ఫరాబీ కజఖ్ నేషనల్ యూనివర్సిటి ఛాన్సలర్ ప్రొఫెసర్ డాక్టర్ దేమ్ తత్యానమాల్, శ్రీలంక మెడిసిన ఆల్టర్‌నేటివ డైరెక్టర్‌లు రోషన్ మద్దుమగె, సుగత్ కోటిన్‌కడువలు పాల్గొన్నారు. దళిత కుటుంబంలో జన్మించిన బొల్లమల్ల నర్సింగ్‌రావు చిన్నతనం నుండే ఎన్నో కష్టనష్టాలకోర్చి జీవితంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ ఎదుగుతూ సమాజంలో ఉండే పేదవారి,అభాగ్యుల పట్ల ఎంతో కరుణ కలిగి ఉండేవారు. తనకు తోచిన విధంగా పేదలకు సాయం చేస్తుంటారు. కరోనా సమయంలో సైతం పేదలకు నిత్యావసర సరుకులు, ఆహారం, పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతూ పలువురి ప్రశంసలు పొందారు. తోటి మనిషికి సాయం చేయాలనే తపన నర్సింగ్ రావులో చిన్నతనం నుండే ఉండేదని ఆయన బంధువులు, స్నేహితులు చెబుతుంటారు. అంతేకాక నర్సింగ్‌రావు మాల మహానాడు రాష్ట్ర నాయకులుగా పనిచేస్తూ దళితులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను ముందుండి పోరాడతారు. పాత్రికేయ రంగంలో కూడా అందరి మన్ననలు పొందారు. నర్సింగ్‌రావు ఒక ప్రకటనలో స్పందిస్తూ తనకు ఈ డాక్టరేట్ అవార్డు ఇవ్వడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని, తన సేవలను గుర్తించి డాక్టరేట్ అవార్డును ప్రధానం చేసిన అమెరికన్ యూనివర్సిటీ ఫర్ గ్లోబల్ పీస్ సంస్థకు, ప్రొఫెసర్ డాక్టర్ మధు క్రిషన్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, నిరుపేదలకు, అభాగ్యులకు మనకు తోచిన విధంగా సహాయం చేయాలని నర్సింగ్‌రావు సూచించారు. అదేవిధంగా తనకు అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికి నర్సింగ్‌రావు కృతజ్ఞతలు తెలియజేశారు.ద

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

### తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్

### జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**భువనగిరి, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రహదారి బంగ్లాలో మీడియా సమావేశంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు యం.డి.షానూర్ బాబా హాజరై మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు అందించాలని, జర్నలిస్టులకు నివాసయోగ్యకరమైన ఇండ్ల స్థలాలు అందించి ఇందిరమ్మ గృహ పథకం కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,వృత్తిపరంగా అనారోగ్యానికి గురైనప్పుడు కార్పొరేట్ హాస్పిటల్లో ఉచిత వైద్యం అందించి ఆదుకోవాలని, జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టు పిల్లలకు కార్పొరేట్ స్థాయి పాఠశాలలో ఉచిత విద్యను అందించాలని, జర్నలిస్టులకు గౌరవ వేతనాన్ని 15వేలు అందించాలని కోరారు. తక్షణమే జర్నలిస్టులసమస్యలనుపరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫని, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు రషీద్, సభ్యులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు సంపూర్ణ జీవితం పొందవచ్చు




**అనకాపల్లి, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** సక్రమంగా చికిత్స తీసుకుని మందులు వాడితే ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు కూడా సంపూర్ణ జీవితాన్ని పొందవచ్చునని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జిల్లా లేబర్ లెప్రసీ ఎయిడ్స్ టీబీ నియంత్రణాధికారి డాక్టర్ ఎం ఎస్ వి కే బాలాజీ తెలిపారు. అంతర్జాతీయ ఎయిడ్స్ డే సందర్భంగా ఎన్టీఆర్ వైద్యాలయం నుండి నాలుగు రోడ్డు జంక్షన్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించి అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడారు.



## సమాజానికి మార్గదర్శకులు అధ్యాపకులు

**సమాజం అభివృద్ధి చెందడంలో గురువుల పాత్ర కీలకం**

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**

**అంబర్‌పేట, డిసెంబర్ 1(నిఘా న్యూస్):** అంబర్‌పేట మండలం రికగ్నైజ్డ్ స్కూల్స్ అసోసియేషన్ (ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల సంఘం) ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం, ఎస్‌-ఎస్‌సి టాపర్లకు పురస్కారాల ప్రదాన కార్యక్రమం జరిగింది. బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి, కార్పొరేటర్‌లు పద్మ, అమృత, దూసరి లావణ్య గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ ఒకప్పుడు జీవనోపాధి కోసం స్కూలు టీచర్ అవ్వాలని కోరుకున్నవారు, నేడు సమాజానికి మార్గదర్శకులయ్యారని అభివర్ణించారు. సమాజం అభివృద్ధి చెందడానికి గురువుల పాత్ర అత్యంత కీలకమైనదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా అంబర్‌పేట్ విద్యార్థులు ఎక్కడికెళ్ళినా గొప్ప స్థాయిలో ఎదుగుతూ, అంబర్‌పేట్ పేరు ప్రతిష్టాత్మకంగా నిలిపారని తెలిపారు.ఇది చూసి ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఅంబర్‌పేట మండలం రికగ్నైజ్డ్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జె.రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.రవి, కోశాధికారి జి.శోభా రెడ్డి, టిఆర్‌ఎస్‌ఏ ఆపద్ధర్మ అధ్యక్షుడు ఎస్. మధుసూదన్ సభ్యులు ఎ.నిరంజన్, చంద్రమోహన్ వివిధ కాలేజీల ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలను ప్రచారం చేయండి

- హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం
- నగర నేతలకు దిశా నిర్దేశం చేసిన

**మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**





**హైదరాబాద్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా హైదరాబాద్ లో జరిగే కార్యక్రమాలు విజయవంతం చేయాలని, కార్యాచరణ ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, పథకాలను విస్తృత అవగాహన కల్పించాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. 7,8,9 తేదీల్లో డివిజన్, నియోజకవర్గాలు, రాష్ట్ర స్థాయి లో జరిగే కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. రైసింగ్ హైదరాబాద్ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు, శంఖు స్థాపనలు ఉండడంతో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ ఇన్చార్జి దీపాదాస్ మున్షి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మేయర్ గద్వాల విజయ లక్ష్మి రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్ ,డిసిసి అధ్యక్షులు రొహిన్ రెడ్డి, ఫయిమ్, కార్పొరేషన్ చైర్మన్లు, ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత రెడ్డి, బొంతు శ్రీదేవి, విజయ రెడ్డి స్వర్ణరాజ్ శివమణి కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి... మధ్యవర్తులను ఆశ్రయించవద్దు

**శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల**



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలు మధ్యవర్తులు నాయకుల చుట్టూ తిరగకుండా మండలానికి ఒక ఫోన్ నెంబర్ కేటాయించిన ఎమ్మెల్యే. శ్రీకాళహస్తి పట్టణ పార్టీ కార్యాలయం నందు పత్రికా సమావేశం నిర్వహించిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ ఫోన్ నెంబర్ కు నేరుగా ఫోన్ చేసి ప్రజా సమస్యలు తెలుపాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీనివలన ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలుపొచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ చెంచయ్య నాయుడు రవి నాగమల్లి దుర్గాప్రసాద్ వినయ్ వజ్రాల కిషోర్ సుబ్బయ్య కిట్టు యశ్వంత్ పవన్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు ధ్వంసం



**తూప్రాన్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ నర్సాపూర్ ఎక్స్ రోడ్‌లో టిప్పర్ బైక్‌ను ఢీ కొట్టడంతో బైకుపై ఉన్న తూప్రాన్ వాస్తవ్యుడు చాకలి దశరథ అనే వ్యక్తికి తీవ్ర గాయాలతో పాటు రెండు కాలు పూర్తిగా విరిగి ధ్వంసం అయ్యాయి. తక్షణమే పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని గాయాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు.

# కాంగ్రెస్ పాలనలో... 49మంది విద్యార్థుల మృతి

- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి
- బిఆర్ఎస్ వి రాష్ట ఉపాధ్యక్షుడు సతీష్ డిమాండ్

**సంగారెడ్డి, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు గడిచిన గురుకుల పాఠశాలలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి ఆక్కడే అనే విధంగా ఉన్నాయని బి అర్ ఎస్ వి రాష్ట ఉపాధ్యక్షుడు సతీష్ అన్నారు. ఆదివారం రాష్ట పార్టీ అధ్యక్షుడు కెటిఆర్ ఆదేశాలు అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సూచనల మేరకు సదాశివపేట ఎస్సీ హాస్టల్ సందర్శించడం జరిగిందని తెలిపారు. రాష్ట వ్యాప్తంగా బిఆర్ఎస్‌వి అధ్వర్యంలో గురుకుల బాట కార్యక్రమం చేపడుతున్నమని పేర్కొన్నారు. రాష్ట్రం లోని ప్రభుత్వ హాస్టల్స్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి రాష్ట ప్రభుత్వం నివేదికలు ఇవ్వనున్నమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల తర్వాత కూడా హాస్టల్ విద్యార్థుల కనీస సౌకర్యాలు తీర్చడం లేదనీ అన్నారు. హాస్టల్స్ విద్యార్తుల అవసరాలు సంక్షేమం పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా ప్రభుత్వం ఉందని విమర్శించారు. హాస్టల్ పరిస్థితులను పరిశీలించి, విద్యార్థుల సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్స్ లో పాడుబడిన బాత్రూంలు, నిత్యం పాములు విద్యార్థులకు దర్శనం ఇస్తున్నవని పేర్కొన్నారు. చలి కాలంలో హాస్టల్ విద్యార్థులకు కనీసం హాస్టల్స్ లో బేడ్ షీట్లు కూడా లేవని అన్నారు.హాస్టల్ లో అపరిశుభ్రత నెలకొని ఉందని తెలిపారు. హాస్టల్స్‌లో పరిశుభ్రత లోపం వల్ల విద్యార్థులు డెంగ్యూ జ్వరం భారిన పడి బాధపడు తున్నరని తెలిపారు.హాస్టల్స్ నందు ఫ్యాన్లు టాయిలెట్ల సక్రమంగా లేవని పేర్కొన్నారు. కనీస మౌలిక సౌకర్యాలు లేకపోవడం వల్లే విద్యార్థులు నిత్యం ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో చదువుల కోసం వస్తే విద్యార్థుల చనిపోవడటం ఏమిటని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గడిచిన 11నెలల్లో 49హాస్టల్ విద్యార్థులు అనారోగ్యం బారిన పడి మృతి చెందారన్నారు. పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణమని తెలిపారు. నేటికీ విద్యాశాఖ మంత్రి లేక పోవడం పై విచారం వ్యక్తం చేశారు.రాష్ట ముఖ్య మంత్రి విద్యా శాఖ మంత్రి ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ హాస్టల్ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు బిఆర్ఎస్ వి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలోసదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్ కౌన్సిలర్ సాతాను శ్రీశైలం టీఆర్ఎస్ పట్టణ నాయకుడు వీరేశంబి అర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు రాజేందర్ నాయక్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీహరి ఇతర నాయకులు క్రాంతి, వేంకట్, పాండు నాయక్, రోషన్, నిఖిల్, అక్షయ్, నజీర్, రాము, చిన్న, సందీప్, అఖిల్, జైయెందర్ తదితరులు గురుకుల బాట కార్యక్రమం, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కీలక ముందడుగుగా నిలిచింది. ఈ కార్యక్రమం బీఆర్ఎస్ పార్టీ సామాజిక బాధ్యతను మరొకసారి నిరూపించింది.



## ఆర్ఎస్ ప్రవీణ్ కుట్రలో భాగంగానే ఫుడ్ పాయిజన్

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



**పెబ్బేరు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో రోజు రోజుకు పెరుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు సంక్షేమ గురుకుల హాస్టల్స్ లో ఫుడ్ పాయిజన్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ భారీ కుట్రకు తెరలేపారని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఘాటుగా విమర్శించారు. ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో సంక్షేమ హాస్టళ్ల కార్యదర్శిగా పని చేసిన విషయం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలిసిందే అని అన్నారు.ఈ క్రమంలో ఆయన అప్పట్లో ఫుడ్ కాంట్రాక్టు, వర్కర్స్‌ను నామినేట్ పద్దతిలో నియమించడంతో ప్రస్తుతం వాళ్లలో కొందరు ఇంకా ఆయన కంట్రోల్‌లోనే ఉన్నారు.ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదుర్కొలేని కుచ్చిత బుద్దిగల బీఆర్ఎస్ నాయకులు వారి విష ప్రయోగాలను విద్యార్థులపై ప్రయోగించడం సిగ్గుచేటని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు ప్రాముఖ్యత ఇస్తూ సంక్షేమ హాస్టల్స్‌లో డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచడం తో పేద విద్యార్థులలో విద్య పట్ల ప్రభుత్వ చర్యల పట్ల విశ్వసనీయత బాగా పెరగడాన్ని జీర్ణించుకోలేని దుర్మార్గులు విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠతను దిగజార్చేందుకు విద్యార్థులలో ఆత్మ స్టైర్యాన్ని దెబ్బతీసేందుకు బిఆర్ఎస్, అర్.ఎస్ ప్రవీణ్ కుమార్ చేస్తున్న భారీ కుట్రనే ఈ ఫుడ్ పాయిజన్ అని అన్నారు. బీఆర్ఎస్ విషప్రయోగాలను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తిప్పికొట్టాలని, హాస్టల్ విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించుట కోసం వసతి గృహాలను సందర్శించాలని విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని కార్యకర్తలకు తెలియజేశారు.వనపర్తి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులందరూ ఆయా మండలాలలోనీ కేజీబీవీ, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలతో పాటు గురుకుల విద్యాలయాలను సైతం సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారిలో మనో ధైర్యాన్ని నింపాలని ఎమ్మెల్యే సూచించారు. హాస్టళ్లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## మాధవ వెంకట కృష్ణకు ప్రపంచ రికార్డుల్లో చోటు

**షిర్డీసాయి గాన యజ్ఞం : నాలోనేను పుస్తకాల ఆవిష్కరణ**




**హైదరాబాద్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** షిరిడీ సాయి గాన యజ్ఞం, నాలో నేను అనే పుస్తకావిష్కరణ సభ ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షులు గుత్తికొండ సుబ్బారావు అధ్యక్షతన ఆదివారం రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోవిడ్ క్లిష్ట సమయంలో షిరిడీ సాయి గాన యజ్ఞం పేరిట సాయిబాబా పేరిట 108 పాటలను రచించిన మాధవ వెంకట కృష్ణకు ప్రపంచ రికార్డుల భారత ప్రతినిధి లయన్ కెవి.రమణారావు సమక్షంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన జడ్జి ఎం.సత్యనారాయణ మూర్తి చేతుల మీదుగా ఇండియా ఇంటర్నేషనల్ వరల్డ్ రికార్డ్స్, యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, టాలెంట్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, రైటర్స్, పోయెట్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అను 4 ప్రపంచ రికార్డులను అందజేశారు. కోసూరు మాధవ వెంకటకృష్ణ రచించిన రెండు పుస్తకాలు 'షిరిడి సాయి గాన యజ్ఞం' పాటల పుస్తకం 'నాలో నేను' అనే కవితా సంపుటిని ఎం.సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా ఆవిష్కరించారు. విశిష్ట అతిథులు విశ్రాంత న్యాయమూర్తి నాయుడు నాగరాజు, జస్టిస్ చింత్యాల హేమంత్ కుమార్, ఆత్మీయ అతిధులుగా అన్నవరపు బ్రహ్మయ్య, వరల్డ్ రికార్డుల విజేత ఆత్మకూరి రామకృష్ణ, అన్నవరం బ్రహ్మయ్య, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ సంఘ కార్యదర్శి బడే ప్రభాకర్, సెన్సార్ బోర్డు సభ్యులు వడ్డీ ఓం ప్రకాష్ నారాయణ, వివి.ప్రసాద్ రచయితతో ఉన్న తమ ఆత్మీయ స్నేహాన్ని వివరించారు. దూరదర్శన్ డిప్యూటీ డైరెక్టర్ హనుమంతరావు షిరిడి సాయి గాన యజ్ఞం పుస్తకాన్ని విశ్లేషించారు. రెండవ పుస్తకం 'నాలో నేను'ను సాహితి విమర్శకుడు సవరం వెంకటేశ్వరరావు విశ్లేషించారు. సుప్రసిద్ధ సంగీత దర్శకులు గోపాల్, సినీ నేపథ్య గాయకులు నిహాల్, హరి గుంటలను ఘనంగా సన్మానించారు.

## మూడేళ్లుగా కొనసాగుతున్న రోడ్డు నిర్మాణం



**బిజెపి ఆధ్వర్యంలో ఈ నెల 3న ఎస్ఈ కార్యాలయం ముట్టడి**

**రామడుగు, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతో గత మూడేళ్లుగా రోడ్డు పనులు నత్తనడకన కొనసాగిస్తూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల మూడున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి ఎస్ ఈ కార్యాలయం ముట్టడికి రంగం సిద్ధం చేసినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ తెలిపారు. రామడుగు మండల కేంద్రంలో ఆదివారం మండల అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపెల్లి హవేలీ మండల కేంద్రం నుండి షానగర్ మీదుగా గంగాధర వరకు ఉన్న రోడ్డు చెడిపోవడంతో గత మూడేళ్ల కింద నాన్ ప్లాన్ గ్రాంట్ కింద ఆర్ అండ్ బి పి డబ్ల్యు డి రోడ్డును రెండు కోట్ల 14 లక్షల రూపాయల నిధులతో ప్రారంభించిన రోడ్డు పనులు మూడు సంవత్సరాలైనా నత్తనడకన సాగిస్తూ రోడ్డును పూర్తి చేయకపోవడం పూర్తిగా అధికారుల నిర్లక్ష్యమేనని అన్నారు. ఆ మార్గాన ప్రజల ప్రయాణాలకు వీలుకాకుండా రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ రోడ్డును తవ్వి కంకర పోయడం వల్ల రోడ్డు విస్తరించి ఉన్న పది గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రారంభించినప్పటి నుండి ఆ రోడ్డుపై ప్రయాణిస్తున్న సందర్భంగా సుమారు 15 ప్రమాదాలు జరిగాయని ఈ ప్రమాదాల్లో చాలామంది గాయపడడంతోపాటు ఇద్దరు మృతి చెందినట్లు కూడా సాక్ష్యధారాలు ఉన్నాయన్నారు. వెంటనే రెండు రోజుల్లోగా రోడ్డు పనులను ప్రారంభించడంతోపాటు ఆ రోడ్డుపై ప్రమాదాల బారిన పడ్డ క్షతగాత్రులకు నష్టపరిహారం కల్పించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల్లో రోడ్డు పనులను ప్రారంభించని పక్షంలో ఈ నెల మూడవ తేదీన పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఎస్ ఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ ఎంపిటిసి సభ్యులు మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శులు పోచంపెల్లి నరేష్, పూరేళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రామ్, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మణ్, మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్, బూత్ కమిటీ అధ్యక్షులు కదారి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన బుర్రా వెంకటేశం, ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు.
- హైదరాబాద్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):

## తీర్థ యాత్రల పేరుతో... భక్తులకు 15 కోట్ల కుచ్చు టోపి

**పుణ్యక్షేత్రాల పేరుతో శ్రీ గాయత్రి టూర్స్ ట్రావెల్స్ భారీ మోసం**

**న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ ఎదుట బాధితుల ధర్నా**






**ఉప్పల్, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** ఉప్పల్ కళ్యాణపురిలో శ్రీ గాయత్రి టూర్స్ ట్రావెల్స్ భరత్ కుమార్ నిర్వహిస్తున్నాడు. మనససరోవరం, ఇతర టూర్స్ పేరిట సోషల్ మీడియాలో భారీగా పబ్లిసిటీ చేసుకుంటూ గత ఐదు ఏళ్ళ నుండి దాదాపు 15 కోట్లు వసూళ్లు శ్రీ గాయత్రీ ట్రావెల్స్ నిర్వాహకుడు భరత్ కుమార్ శర్మ వసూలు చేశాడు.తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక తమిళనాడుకు చెందిన యాత్రికుల వద్ద భారీగా వసూళ్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇప్పుడు అప్పుడు అంటూ గత మూడేళ్ళ నుండి కరోనా పేరు చెప్పి శ్రీ గాయత్రీ ట్రావెల్స్ నిర్వాహకుడు తప్పించుకు తిరుగుతున్నాడు.తీసుకున్న డబ్బులు ఇవ్వకపోవడం, మాయమాటలు చెబుతూ రేపు మాపు టూర్ అంటూ బాధితులని నిర్వాకుడు భరత్ కుమార్ మోసం చేస్తూ వస్తున్నాడు. ఒక్కొక్కరి నుండి రెండు నుండి మూడు లక్షల రూపాయల వసూళ్లు. 500 మంది పైగా బాధితులు ఉన్నారు.బాధితులు నాలుగు నెలల క్రితం ఉప్పల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో నిర్వాహకుడు భారత్ కుమార్ శర్మ ని అరెస్ట్ చేసి ఉప్పల్ పోలీసులు రిమాండ్ కు తరలించారు. భరత్ కుమార్ బెయిల్‌పై బయటికి వచ్చి మళ్లీ యాత్రల పేరిట వసూలు చేస్తున్నాడని బాధితుల ఆరోపిస్తున్నారు. భరత్ కుమార్‌ను అరెస్ట్ చేసి, తమకు న్యాయం చేయాలని ఉప్పల్ పోలీస్ స్టేషన్ ముందు బాధితుల ఆందోళనకు దిగారు.

## డిసెంబర్ 7న ఆటోల బంద్

**నాచారం, డిసెంబర్ 1 (నిఘా న్యూస్):** నాచారం డివిజన్ లో ఆటో జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7వ తేదీన జరగబోయే ఆటో బంద్ పోస్టర్ ను సిటీ ఆఫీస్ హెచ్‌ఎంటి నగర్ నాచారంలో బిఆర్ టియు రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఏడిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, టి యు సి ఐ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు లింగం గౌడ్, శాతం రమేష్ హైమద్ అక్కి రామాంజనేయులు, తిరుమల్, కిషన్ శ్రీరామ్ సాయి, మున్నా యాదవ్, కుమార్, ఉపేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ బంధు నిర్వహిస్తున్నారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆటో డ్రైవర్లు సంపూర్ణంగా బందులో పాల్గొని జయప్రదం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిసెంబర్ 9న జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఆటో డ్రైవర్ల సమస్యలు చర్చకు వచ్చి పరిష్కారం దిశగా ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com